# అశ్వమేధ యజ్ఞము - అనుయాజ

## గాయత్రీ-లలితా-భాగవత-విశ్వఏకీకరణ యజ్ఞము





గురుదేవులు
వేదమూర్తి, తపోనిష్ఠ, పండిత
**శ్రీరామశర్మ ఆచార్య**



మాతా **భగవతీ దేవీశర్మ**

**డాక్టర్ మారెళ్ళ శ్రీరామకృష్ణ**, M.Sc., Ph.D.

పరమపూజ్య గురుదేవులు వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ట

పండిత శ్రీరామశర్మ ఆచార్య

మరియు

మాతా భగవతీదేవి శర్మల

ప్రేరణతో, సంరక్షణలో, ఆధ్వర్యములో

**అశ్వమేధ యజ్ఞ శృంఖల**

భావనాశీలురగు ప్రజ్ఞాపుత్రుల ద్వారా నిర్వహించబడుచున్నది.

---

పూజ్య గురుదేవుల తపః ప్రాణశక్తుల సంయోగముతో ఆవిర్భవించిన

**అశ్వమేధీయశక్తి** ని

అశ్వమేధయజ్ఞములోని అనుయాజలోని భాగంగా

నూతన యుగ ప్రపంచ పౌరుల నిర్మాణముకొఱకు

గాయత్రీ-లలితా-భాగవత-విశ్వఏకీకరణ యజ్ఞముగా

అందచేస్తున్నాము.

డాక్టర్. మారెళ్ళ శ్రీరామకృష్ణ, M.sc., Ph.D.

# ముందుమాట

## అశ్వమేధము : రాష్ట్ర జాగరణ ప్రక్రియ

అసుర సంహారము, దుష్టశిక్షణ తరువాత జరిగే నిర్మాణాత్మక ప్రక్రియలో అశ్వమేధము అతి మహత్వపూర్ణ పాత్ర వహిస్తుంది. రాముడు, కృష్ణుడు, సూర్య, చంద్రవంశరాజులు అనేకమంది రాజర్షులు నవనిర్మాణ క్రియాకలాపాలకు అశ్వమేధము ద్వారా శక్తిని జాగృతము చేసి వాడుకున్నారు.

ఆ కాలంలో యీ యజ్ఞమును రాజులు చేసేవారు. అది వారికి సార్వభౌముకతను ప్రసాదించేది. ఈనాడు ప్రజాస్వామ్యవ్యవస్థ వచ్చింది . ప్రజలే పరిపాలకులు కనుక, మనమే ప్రజాభిప్రాయమును మార్చుటకు అశ్వమేధ పరంపరను కొనసాగించాలి.

**పూజ్యగురుదేవులు శ్రీరామశర్మ ఆచార్య, మాతాజీల సంరక్షణ, ప్రేరణ, అధ్వర్యంలో అశ్వమేధ మహాయజ్ఞ శృంఖల కొనసాగుతున్నది.** అశ్వమేధము అనగా జ్ఞానశక్తి, క్రియాశక్తుల జాగరణ. యజ్ఞానంతరము వుత్పత్తి అయిన ఆ విశిష్ఠశక్తిని అనుయాజ ద్వారా విశ్వానికి పంచిపెట్టాలి. అనుయాజ అనగా ఇచ్ఛాశక్తి. దీనిని దేవదక్షిణ లేక బలి అని కూడా అంటారు.

**అశ్వమేధము : జ్ఞానశక్తి + క్రియాశక్తుల జాగరణ.**

**అనుయాజ(సంకల్ప లేక ఇచ్ఛాశక్తి)** : అనుయాజ అనగా అశ్వమేధము అయిపోయిన తరువాత ఆ యజ్ఞములో ఆవిర్భవించిన దివ్యశక్తిని తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వరప్రణిధానము అనే మూడు క్రియా కలాపాల ద్వారా దశదిశలా వ్యాప్తిచేయుట.

***తపః స్వాధ్యాయ ఈశ్వరప్రణిధానాని క్రియాయోగః ॥ (పతంజలి యోగసూత్రము). గాయత్రీ–లలితా–భాగవత–విశ్వపీకీకరణ యజ్ఞ విధివిధానాల ద్వారా ప్రజలలో నిర్మాణాత్మక చైతన్యం తీసుకురావాలి.***

*గాయత్రీ* : సద్బుద్ధి, వివేకమును పెంచే శక్తి – స్వాధ్యాయము, ధారణ. స్వాధ్యాయానికి గాయత్రీ మహావిజ్ఞాన్ మూడు భాగాలు, శ్రీమద్రామాయణము మొదలగు వానిని వుపయోగించుకోవాలి.

*లలిత* : దైవీకార్యక్రమములు చేయటానికి కావలసిన ప్రేరణను యిచ్చేశక్తి, సావిత్రీశక్తి – తపస్సు – ధ్యానము. తపస్సులో భాగంగా పతంజలి యోగసూత్రాలను అధ్యయనము చెయ్యాలి. శ్రీవిద్య,శ్వాసమహావిజ్ఞానము మొదలగు వానిని వుపయోగించుకోవాలి.

*భాగవతము* : విశ్వసంచాలన చేసే శక్తి. ఈశ్వరప్రణిధానము (సమాధి). మహాభారతము, గురుపరంపర మొదలగు వానిని వుపయోగించుకోవాలి.

ధారణ – ధ్యానము – సమాధి, యీ మూడింటిని కలిపి సంయమనము లేక చేతనత్వవిజ్ఞానము (consciousness technology) అంటారు.

సంయమనము లేక చేతనత్వవిజ్ఞానము (consciousness technology)ను అనుయాజగా యీ యజ్ఞవిధానము ద్వారా విశ్వఏకీకరణ లక్ష్యముగా అందచేయబడుచున్నది.

## విశ్వఏకీకరణ మహాయజ్ఞము

*22-12-04 గీతాజయంతి పర్వదిన సందర్భంగా శ్రీకృష్ణానంద ఆశ్రమం, గోశాల , ఎల్లబాలెంలో పూజ్యులు డా॥శ్రీ.రామకృష్ణగారు, యిచ్చిన ప్రవచనమునుండి.*

రాబోయే 20 ఏళ్లలో ఆంధ్రప్రదేశ్, ప్రపంచ చరిత్రలోనో, లేకపోతే గ్రహాల చరిత్రలోనో గొప్ప మార్పును తీసుకొని రాబోతోంది. ఇతర గ్రహవాసులు కూడా రాబోతున్నారు మన మధ్యకి. కానీ యెప్పుడు రాబోతున్నారు అంటే మీరు ప్రయత్నం చేస్తే. మీరు ఆహ్వానిస్తే వాళ్ళు వస్తారు. ఇంకో దేశపు ప్రెసిడెంట్ మన దేశానికి రావాలంటే ఆహ్వానించకుండా రాడు. నువ్వు యింకో దేశానికి వెళ్లాలన్నా నీకు వీసా కావాలి. నువ్వు అలా అనుకోగానే వెళ్లిపోలేవు. అందుచేత యితర గ్రహవాసులని మనము పిలవగలగాలి . పూర్వకాలంలో అయితే

నవగ్రహపూజ చేసి పిలవగలిగే వాళ్ళు. ఇప్పుడు నవగ్రహ పూజ యెందుకు చేసుకుంటున్నామో కూడా మనకి తెలియదు. శని బాగాలేడనో, శుక్రుడు బాగాలేడనో, యేదో పిచ్చిగా చేస్తాం తప్ప, అసలు నిజానికి సరిగ్గా చేస్తే యితర గ్రహవాసులు నీ దగ్గరకి వచ్చేస్తారు. ఇంటర్ ప్లానెటరీ ఆర్గనైజేషన్ (ఐ.పి.ఓ.) సంభవమే. దానికి కావలసినటువంటి శక్తి కూడా యీ ఆంధ్రప్రదేశ్‌నుంచే వస్తుంది అని భవిష్యవాణి వుంది. భవిష్యవాణి వున్నది అంటే వాళ్లు అలా ప్రిడిక్ట్ చేశారు కనుక జరగదు. అది జరగవలసి వున్నది కనుక వాళ్లు అలా ప్రిడిక్ట్ చేశారు. మందు వేసుకుంటే జబ్బు తగ్గుతుంది. కానీ మందు వేసుకోవడం వల్ల జబ్బు తగ్గుతుందని కాదు, ఆ జబ్బు వుంటే యీ మందు వేస్తే కచ్చితముగా తగ్గుతుంది.

అందుచేత ఆంధ్రప్రదేశ్ వాళ్లందరూ తలచుకుంటే ఇంటర్ ప్లానెటరీ ఆర్గనైజేషన్ వస్తుంది. దానికి కావలసిన సన్నాహాలు కూడా శ్రీ మహాలక్ష్మీ సాధనలో వున్నాయి. శ్రీ మహాలక్ష్మీ సాధనలో సరస్వతి, లక్ష్మీ, దుర్గా అనిమాత్రమే అనకుండా మహాసరస్వతి, మహాలక్ష్మీ, మహాకాళి అని అంటాము. ఎందుకు "మహా" అంటే మనకు కనిపించే యీ అస్థిత్వం కంటే పైన వున్న ఒక విశేషమైన స్థాయి.

శ్రీ విద్యారణ్యస్వాములవారు అఖండ విజయనగర సామ్రాజ్య స్థాపనకి శ్రీ మహాలక్ష్మీ, సాధనని యిచ్చారు. ఈ విశిష్ట సాధనలో శ్రీమహాలక్ష్మీ, శ్రీమహాకాళీ, శ్రీమహాసరస్వతి కి సంబంధించిన మంత్రాల కూర్పు వున్నది.

శ్రీమహాలక్ష్మీ మంత్రము

**ఓం శ్రీం హ్రీం శ్రీం కమలే కమలాలయే ప్రసీద ప్రసీద శ్రీం హ్రీం శ్రీం ఓం మహాలక్ష్మ్యై నమః ।**

**ఇది వనరులకు, పరిపాలనా వ్యవస్థకు, ఇచ్ఛాశక్తికి సంబంధించిన మంత్రము.**

శ్రీమహాకాళి మంత్రము

**దుర్గే స్మృతా హరసి భీతిమశేష జంతోః । స్వస్థైః స్మృతా మతి మతీవ శుభాం దదాసి ॥**

**దారిద్ర్య దుఃఖ భయహారిణీ కాత్వదన్యా । సర్వోపకార కరణాయ సదార్ద్రచిత్తా ॥**

**ఇది ఒక పనిని నిర్విఘ్నముగా, తీరికగా చెయ్యటానికి కావలసిన క్రియాశక్తిని యిస్తుంది.**

## శ్రీమహాసరస్వతి మంత్రము

ఓం ఐం హ్రీం శ్రీం క్లీం వదవద వాగ్వాదిని ఐం సౌః హంసః ఆం హ్రీం క్రోం క్లీం శ్రీం హుం స్వాహా ॥

స్వాహా హుం శ్రీం క్లీం క్రోం హ్రీం ఆం హంసః సౌః ఐం వాగ్వాదిని వదవద క్లీం శ్రీం హ్రీం ఐం ఓం ॥

**ఇది సంకల్పానికి, జ్ఞానశక్తికి సంబంధించిన మంత్రం.**

మళ్ళీ యీ సాధన బయటకు వచ్చి మనమందరము చేసుకుంటున్నాము అంటే ఆంధ్రప్రదేశ్‌కి, మీ ద్వారా యే శక్తి అందబోతోందో నాకు తెలీదు, చూద్దాం ఏమవుతుందో. కానీ యీ సాధనకి ఒక విశేషమైన రోజు వున్నది. దాన్ని "గురుపుష్యయోగము" అంటారు. గురువారం, పుష్యమి నక్షత్రం కలిసిన గురుపుష్యయోగము రోజున యీ సాధన చేస్తే చాల మంచి ఫలితాలనిస్తుంది. దీనిని వుపయోగించుకోవాలి అంటే మీరు క్రమము తప్పకుండ దీన్ని పఠించాలి. దానికి బాగ ప్రణాళిక వేసుకుని యజ్ఞంతో పాటు యిది చేసుకుంటే కచ్చితముగా ఫలితాలు వస్తాయి. చదివేశాను, కానీ పరీక్ష వ్రాయను అంటే ఫలితం రాదు నీకు. చదవలేదు పరీక్ష రాస్తావు, అయినా ఫలితం నీకు రాదు. అందుచేత చదవాలి, అభ్యాసము చేయాలి. అలా అభ్యాసము చేయడాన్నే యజ్ఞము అంటాము మనం. శ్రీమహాసరస్వతి, శ్రీమహాలక్ష్మి, శ్రీమహాకాళి అనే మూడు శక్తులు, వుపయోగించుకునే విధానాన్ని యజ్ఞము అంటాము. కాని చాలామంది యజ్ఞము అంటే ఏమనుకుంటారు అంటే నాలుగు సమిధలు పెట్టి అగ్ని రాజిల్ల జేసి, ఆహుతులు వేసి స్వాహా, స్వాహా అంటే యజ్ఞము అని. కానీ "యజ్ఞానాం జపయజ్ఞోస్మి" అంటాడు శ్రీకృష్ణుడు. అంటే జపం కూడా యజ్ఞము అని తెలుస్తోంది కదా. దాని తరువాత స్వాధ్యాయ యజ్ఞము అని ఒక యజ్ఞము వున్నది. విద్యార్థులందరూ యీ యజ్ఞమునే చేస్తారు. అందుచేత అలా ఒక యజ్ఞంలాగా అధ్యయనము చేసినప్పుడు నీకు ఫలితం వస్తుంది. కదా! అందుచేత యజ్ఞము అంటే అర్థము అయ్యింది కదా. ఇట్ ఈజ్ ఏ ప్రోసెస్ ఆఫ్ గోయింగ్ ఎలాంగ్ ఏ పాత్ – అంటే మార్గము అని. అందుచేత యజ్ఞము ఎప్పుడుకూడా ప్రమాదరహితమైన, నిష్కంటకప్రాయమైన మార్గమని అర్థము. యజ్ఞము ఒక రాజమార్గము.

అనేకమంది మహర్షులు, అనేకమంది మహాత్ములు ఆ దారి వెంట ప్రయాణించి ఫలితాలు పొంది నీవు చెయ్యి, నీకు ఫలితం వస్తుంది అన్నారు. ఆ మహనీయులు చెప్పిన మార్గంలో మనం వెళ్లం. ఇంకో దారిలో వెళ్తాం. ఫలితాలు రావు. దారి తప్పుతాం. అందుచేత యజ్ఞము అంటే, యీ మూడు శక్తులని వుపయోగించుకొనే దారి. ఏ మూడు శక్తులని వుపయోగించుకుంటాం? సంకల్పము, జ్ఞానము, వనరులు. దాన్నే మనం ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి అంటాము. ఇచ్ఛా అంటే సంకల్పము. జ్ఞానము అంటే యెలా చెయ్యాలి అనే అవగాహన. క్రియ అంటే వున్న వనరులను జ్ఞానముతో వుపయోగించుకొనే విధానము. ఉదాహరణకి పాయసం తయారు చేయాలి. మరి దానికి ముందు తయారు చేయవలసిన జ్ఞానం వుండాలి, కావలసిన వనరులుండాలి. జ్ఞానము వున్నది, వనరులు వున్నాయి. కానీ నీకు ఐద్ధకంగా వున్నది అంటే సంకల్పం లేదు, కోరిక లేదు. అందుచేత ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి యీ మూడింటిని కలిపి మనల్ని లక్ష్యము వైపు తీసుకువెళ్లేటటువంటి మార్గాన్ని యజ్ఞము అంటాము.

చాలామందికి యజ్ఞము అంటే యీ అర్థమని తెలియదు. యః+జ్ఞ అనగా, యః – ఎవరికైతే, జ్ఞ – తెలుసో; అనగా తెల్సి చేసే ప్రక్రియ యజ్ఞము. ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి తెలుసుకుని ఆచరించవలసిన మార్గమును యజ్ఞము అంటాము.

అందుచేత యజ్ఞము చేస్తున్నప్పుడు ఆ యజ్ఞం యెందుకు చేస్తున్నారో, దానికి సంబంధించిన సంకల్పం మీకు వుండాలి. రెండవది ఆ లక్ష్యాన్ని పొందడానికి యేమి చేయాలో, యెలా చెయ్యాలో అనే జ్ఞానం వుండాలి. దాని తరువాత ఆ లక్ష్యాన్ని చేరటానికి కావలసిన క్రియ చేయగలగాలి. అందుచేత యీ మూడింటినీ కలిపేటటువంటి ఒక యజ్ఞాన్ని మీకు పరిచయము చేస్తున్నాను. దాన్ని గాయత్రి– లలితా – భాగవత మరియు విశ్వఏకీకరణ యజ్ఞం అంటాము.

## *గాయత్రిసాధన*

*దీనిలో మొదటిది గాయత్రి. గాయత్రి అంటే కేవలం అది మంత్రం అనుకుంటే అది గాయత్రి కాదు.*

గాయత్రి అంటే "నాకు సద్బుద్ధి కావాలి" అనే సంకల్పం. గాయత్రి మంత్రంలోని భావన కూడా అదే. ఇవంతా కాకుండా, ఓ సూర్యదేవా! నాకు సద్బుద్ధినివ్వు అని ప్రార్థించినా గాయత్రి చేసిన ఫలితమే వస్తుంది. జాగ్రత్తగా అర్థము చేసుకోండి. గాయత్రి మంత్రాన్ని ఋషులు శబ్దవిజ్ఞానాన్ని వుపయోగించి మనకందించారు. గాయత్రీమంత్రాన్ని, శబ్దాన్ని విజ్ఞానముతో కలిపిచ్చారు కనుక అది సద్బుద్ధిని త్వరగా యిస్తుంది.

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి, ధియోయోనః ప్రచోదయాత్ ॥

అనే అక్షరమాలిక శబ్ద విజ్ఞానముతో యివ్వబడింది కనుక తొందరగా పనిచేస్తుంది.

ఉదాహరణకి, నేను కుడి చేయి పైకి యెత్తండి, కుడి చేయి పైకి యెత్తండి, కుడి చేయి పైకి యెత్తండి, అని అంటూ వుంటుంటే – చూశారా నేను యిన్నిసార్లు అలలా అన్నా ఒకరిద్దరు మాత్రమే యెత్తారు. అంటే శబ్దము తెలిసీ, దాని అర్థము తెలిసిన తర్వాత కూడా నువ్వు తొందరగా ఆచరించవు.

అలాగే గాయత్రి మంత్రము యేమి చెప్తోందో నీకు తెలియకపోతే, దాన్ని ఆచరణలో నువ్వు పెట్టకపోతే యేం లాభం? కానీ ఋషులకి మన యీ బలహీనత తెలుసు. వీళ్లకి ఏం చెప్పినా వినరు అని తెలుసు కనుక, శబ్దవిజ్ఞానాన్ని వుపయోగించుకున్నారు వాళ్లు. ఇప్పుడు కాకపోతే యింకో జన్మలో అయినా వాడు దారిలో పడిపోతాడు. తెలిస్తే మొదటిసారే దారిలో పడిపోతాడు. రెండోసారి నువ్వు మంత్రం అనక్కరలేదు. నాకు సద్బుద్ధి కావాలి అని నువ్వు సరెండర్ అయిపో. సమర్పణ చేసుకో. ఉప్పు లేకుండా, కారం లేకుండా, నూనె లేకుండా ఆహారం తినడం మంచిది అని మీలో తెలియని వాళ్లు యెవరైనా వున్నారా? మీలో అందరికీ తెలుసు, పచ్చి కాయగూరలు తినటం, వంటలో యెటువంటి నూనె, ఉప్పు, కారం లేకుండా తినడం మంచిది అని. కానీ మీలో యెంతమంది అలా తింటున్నారు? ఇక్కడా అంతే. మంత్రము గొప్పదే. కానీ ఆచరణలో పెట్టకపోతే అది యెంత గొప్పదైనా దాన్ని నీవు వుపయోగించుకోలేవు.

మంత్రజపం నీకు ఫలితం యివ్వాలంటే నీకున్న జ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి. నువ్వు ఇంజనీరింగ్ చదివాక, ఉద్యోగంలో చేరతావు. మరి అక్కడ నువ్వు యేమి చేయాలి? అక్కడ నీ జ్ఞానాన్ని ఉపయోగించాలి.

వుపయోగించకపోతే అది నీకు ఫుడ్ పెట్టదు. ఆచరణలో పెడితే మొదటి రోజు నుంచే మీకు ఫలితాలు రావడం మొదలుపెడతాయి. అదీ గాయత్రీ అంటే. అందుచేత మీకు ముందు సద్బుద్ధి ఎలా రావాలో, ఆ సద్బుద్ధి మార్గంలో యెలా వెళ్లాలో మీకు యీ యజ్ఞంలో నేర్పబడుతుంది. గాయత్రి మంత్రము గురించి నేను మాట్లాడడం లేదు. నేను మంచి మార్గంలో వెళ్లాలనుకుంటున్నాను అని ఆహుతులు వేసినా మీకు అవే ఫలితాలు వస్తాయి. ఇంగ్లీషులో ఐ వాంట్ వాటర్ అన్నా, హిందీలో పానీ దో అన్నా, తెలుగులో నీళ్లు కావాలి అన్నా వచ్చేది ఒక్కటే. మరి యిక్కడెందుకు మీరు సంస్కృతంలోనే అన్నారా, ఫలానా భాషలో అన్నారా అని గందరగోళపడతారు. కానీ సంస్కృతంలో అంటే బాగుంటుంది. ఎందుచేతంటే సంస్కృతభాషలోనే ఇంటర్ గెలాక్సికల్ కనెక్షన్స్ వున్నాయి.

ఇక్కడ సూపర్ కంప్యూటర్స్‌లో వాడే కండక్టర్స్ గురించి కొంచెం చెప్తాను. ఏ సూపర్ కంప్యూటర్ గురించి ఇప్పుడు శాస్త్రవేత్తలందరూ ప్రయత్నం చేస్తున్నారో అది నీ బ్రెయినే. ఇట్ యూజెస్ దట్ క్వాంటమ్ లెవెల్ పాజిబిలిటీస్. ఇప్పుడు సూపర్ కంప్యూటర్స్‌ని మించిన క్వాంటమ్ కంప్యూటర్స్ కోసం శాస్త్రవేత్తలు ప్రయత్నం చేస్తున్నారు. అంటే అతి సూక్ష్మ కంప్యూటర్లన్నమాట. కానీ యిప్పుడున్న సూపర్ కంప్యూటర్స్‌కి యిన్ని భాషలు అక్కర్లేదు. కేవలము రెండే తెలుసు దానికి. ఎగ్జిస్టింగ్, నాన్ ఎగ్జిస్టింగ్. 0,1. ఒకటి అంటే ఇట్ ఎగ్జిస్ట్స్, సున్నా అంటే ఇట్ డసన్ట్ ఎగ్జిస్ట్ - సున్నాని వుపయోగించుకొని వారు భగవంతుడిని తెలుసుకోగలరు.

ఋషులు కేవలం సున్నాలని వుపయోగించి భగవంతుడిని తెలుసుకున్నారు. కానీ నాకు యీ విషయం నేను యీ సూపర్ కంప్యూటర్స్ గురించి చదివిన తరువాత అర్థమయ్యింది. సంస్కృతం కంటే ఇంగ్లీషు మనకి బాగా వచ్చు కనుక. అంటే యీ గాయత్రి మనల్ని యీ సూపర్ కంప్యూటర్స్ మానిప్యులేషన్‌కి, యింకా పైకి తీసికొని వెళుతుంది. సూపర్ కంప్యూటర్స్‌ని ఆపరేట్ చేయాలంటే యెన్నేళ్లు చదవాలి మీరు. కొన్నేళ్లు చదవాలి కదా. రోజుకి యెంత సేపు చదవాలి. రోజంతా చదవాలి. అప్పుడు మాస్టర్స్ డిగ్రీ వస్తుంది. మరి అలాంటిది యీ గాయత్రి యజ్ఞము అదీ చేస్తున్నప్పుడు, యెంత కష్టపడాలి. కేవలం యేదో కాసేపు యజ్ఞం చేస్తే సరిపోదు. అందుచేత మొదటియాస్పెక్ట్ ఆఫ్ దిస్ యజ్ఞ ఈజ్, ఇట్ డెవలెప్ ఇన్ యు దట్ లాంగ్వేజ్, విచ్ కాన్ టేక్ యూ టు ఇంటర్‌గెలాక్సీస్.

# లలితాసాధన

రెండోది లలిత. "నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్". నాకు తెలిసి లలితా పారాయణలు ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతున్నాయి. కోట్లకోట్ల పారాయణలు జరుగుతున్నాయి. ఈ కోట్ల కోట్ల పారాయణలలో వున్న చాల గొప్ప విషయం యేమిటంటే లలితాదేవి యొక్క ఆవిర్భావం. దాని గురించి మనం మర్చిపోతాం.

*శ్రీమాతా శ్రీమహారాజ్ఞీ శ్రీమత్సింహాసనేశ్వరీ । చిదగ్ని కుండ సంభూతా దేవకార్య సముద్యతా ॥*

అంటే లలిత యేమి చేస్తుంది? డివైన్ వర్క్ చేస్తుంది. దేవకార్య సముద్యత - ఉద్యత అంటే సంకల్పం. అంటే ఉద్యమించడం. అందుచేత దేవకార్యముల నిర్వహణ కోసం కూడా ఈ యజ్ఞం వుపయోగపడుతుంది. మీరు చేయబోయేటటువంటి యజ్ఞము సాధారణమైనటువంటి యజ్ఞము కాదు. మన ఇంట్లో వంట చేయడానికి యెటువంటి సామాగ్రి వాడతామో, అలాంటి సామానే ఫైవ్‌స్టార్ హోటల్ వాడూ వాడతాడు. మొన్న ఒక మాగ్‌జైన్‌లో చూశాను. ఓ గుజరాతీ వంటవాడు వంట చేయడానికి రోజుకి 50 మిలియన్ డాలర్స్ తీసుకుంటాడట. వంట చేయడం అంటే ఆషామాషీ అనుకోకండి. వాడు ఎప్పుడూ ఆకాశంలోనే ఉంటాడు. అంటే ఫ్లైట్‌లో వెళ్లి వంట చేసి వెళ్తాట్ట. మరి వాడు వుపయోగించే దినుసులేమిటి? మనం ఇళ్లలో వాడేవే. కానీ తేడా యెక్కడా అంటే మనం మన కోసమే వండుకుంటాము, వాడు యితరుల కోసం వండుతాడు. మరి హోటళ్లలో అక్కడా కూడా యితరుల కోసమే వండుతారు కదా, కాదు అక్కడ లాభాల కోసం వండుతారు. ఒకసారి పత్రికలవారు వచ్చి ఆయన్ని ఇంటర్వ్యూ చేసినప్పుడు 'ఏమయ్యా నీకు ఇంత అద్భుతంగా వంట చేయడం యెలా వచ్చింది ' అంటే, 'నాకు చిన్నప్పటి నుంచి యితరులకి పెట్టాలనే కోరిక బాగా వుండేది. వాళ్లు తిని రుచిగా వుందని మెచ్చుకుంటే ఆనందించేవాడిని. ఆ సంకల్పంతోనే వంట చేస్తాను, నేనెక్కడ వంట చేసినా', అని చెప్పాడు. వెధవ వంట, రోజూ నేనే చేయాలా? అనుకుంటే ఏ స్థాయిలో క్రిందకి పడిపోతారో మీకు తెలియదు.

**దేవకార్య సముద్యతా** - అంటే నీవు యెప్పుడైతే యితరుల కోసం చేస్తావో, అది నీకు అనేకరెట్లుగా తిరిగి వస్తుంది. ఇది మీరు బాగ గుర్తుంచుకోండి. మీకు యేదైనా బాగ కావాలనుకుంటే మీరు ముందు యివ్వడం

నేర్చుకోండి. గోరింటాకు యెవరికి వారు పెట్టుకుంటే వాళ్ళ చెయ్యి మాత్రమే పండుతుంది. అదే యితరులకి పెడుతున్నప్పుడు ఆ చేయి యెప్పుడూ ఎఱ్ఱగానే ఉంటుంది. కదా! దేవకార్య సముద్యతా అంటే - ప్రపంచం కోసం యెలా జీవించాలి అనేది నేర్చుకోవాలి? ఇతరుల కోసం కాదు, ప్రపంచం కోసం జీవించమంటున్నాను. అది యెలా అనేది యీ యజ్ఞంలో నేర్చుకుంటారు.

లలిత సహస్రనామాలలో చివరిదైన " శ్రీ శివా శివ శక్త్యైకరూపిణీ" - ఎప్పుడైతే శివ, శక్తి కలుస్తాయో అప్పుడు కుండలినీ జాగరణ జరుగుతుంది. లలిత అంటే ఆసక్తి వున్నవాళ్లు కావాలనుకుంటే కుండలినీ లాభాలు కూడా పొందవచ్చు. కానీ అది చివరి ఘట్టము. అందుచేత నాకు కుండలినీ జాగరణ అయిపోతే బాగుంటుంది అనుకుంటే ఎలా? కుండలినీ జాగరణకి మొదటి నియమము దేవకార్య సముద్యతా. అది లేకుండా యీ చివరది రాదు. గాయత్రీ ద్వారా సద్బుద్ధిని పొంది, మీ కార్యాచరణ యితరుల కోసం చేయటమే లలితాసాధన. తరువాతది భాగవత సాధన.

## భాగవతము

ఇది జగద్గురు కాన్సెప్ట్. ద శ్రీకృష్ణ కాన్షెస్‌నెస్ కాన్సెప్ట్. గురువులందరూ యేమి చేస్తారు? వాళ్ల జ్ఞానాన్ని యితరులకిస్తారు. గురువు నీకిచ్చిన జ్ఞానానికి సమానంగా తిరిగి నువ్వు యేమీ యివ్వలేవు. నీకు అక్షరజ్ఞానం వచ్చింది. నువ్వు ఇంజనీర్‌వో, డాక్టర్‌వో అయిపోతావు. నీకు అ,ఆ,ఇ,ఈలు నేర్పిన గురువుకి నువ్వు యేమి యిస్తే ఋణం తీర్చుకోగలవు? నీవు యేమి యిచ్చినా ఋణం తీర్చుకోలేవు. నేను యెందుకు యివ్వాలండీ, అప్పుడు 20 రూపాయలు ఫీజ్ కట్టాను కదా అంటే అసలు కృతజ్ఞత అనేది లేదు మనకి. ఈ ఎడ్యుకేషన్ సిస్టమ్ ఆ కృతజ్ఞతని నాశనం చేసింది. మీకు ఇంజనీరింగ్ విద్య నేర్పినందుకు ఇచ్చే 20 వేలో, 50వేలో సరిపోతుంది అనుకుంటున్నారా? కానీ అది సరిపోతుంది అని మనమెందుకు అనుకుంటున్నామంటే వుయ్ డోన్ట్ హావ్ గ్రాటిట్యూడ్. కృతజ్ఞత లేదు కనుక.అది లేనప్పుడు రూపాయి పావలా యిచ్చినా సరిపోతుంది అనిపిస్తుంది. కృతజ్ఞత వుంటే నువ్వు ఏం చేయవచ్చు అంటే నువ్వు ఆ జ్ఞానాన్ని యితరులకి పంచాలి. అలా ఆ జ్ఞానాన్ని యితరులకు పంచే పరంపరను గురుపరంపర అంటాము.

నువ్వు గురువుకి యివ్వగలిగే యేకైక గురుదక్షిణ యేమిటంటే నువ్వు యితరులకి ఆ లైన్‌లో శిక్షణ యివ్వడమే. అదీ నిజమైన గురుదక్షిణ. ఈ యజ్ఞము యీ మూడు విషయాలను నేర్పుతుంది.

1) సద్బుద్ధి – నీకోసం,

2) నీ కార్యాచరణ – యితరుల కోసం,

3) ఈ జ్ఞానాన్ని యితరులకి అందచేయడము – గురుపరంపర.

ఇతరులతో నీ సంబంధం యెలా వుండాలంటే లలితంగా వుండాలి, మృదువుగా వుండాలి.

మనం అదృష్టవంతులం ఎందుకంటే లలితా పారాయణ, యజ్ఞాలు అనేకం జరుగుతున్న ఆంధ్రప్రదేశ్‌లో మనం వుండడం. ఇంకా ఇంకా లలితా పారాయణలు జరగడానికి మీ ప్రయత్నం మీరు చేయండి. చాల మంచిది అది. ప్లగ్ ఉంది, ఇన్‌స్ట్రుమెంట్ వున్నది. కానీ కరెంట్ జనరేట్ అయితే కదా నీ యింటికి కరెంట్ వచ్చేది. ఈ లలితా పారాయణ, దేవకార్య సముద్యత అంటే దైవ ప్రణాళికలో పని చేయటానికి కావలసిన శక్తినిస్తుంది. ఆ మానసిక స్థితిని యిస్తుంది. ప్రపంచంలో వుంటుంది అది. ఎవరు యేమి చేసినా కూడా అది ప్రకృతిలో యెప్పుడు నిలిచే వుంటుంది. శ్రీకృష్ణుడు స్వయముగా తన నోటితో చెప్పిన భగవద్గీతని మేము రికార్డ్ చేయగలము అని రష్యన్స్ 7 ఏళ్ల క్రితం అనౌన్స్ చేశారు. అంటే ఏ వాక్కు అయినా అది రికార్డ్ అయి వుంటుంది ప్రకృతిలో. "కురుధ్వం అంకితం స్తోత్రం" అంకితం అంటే ప్రకృతిలో పర్మినెంట్‌గా చెక్కబడుతుంది. అందుచేత యీ పారాయణలు మీరు చేస్తూ వుంటే మీకు కూడా లాభం వస్తుంది. కానీ అది ప్రకృతిలో, వాతావరణంలో చెక్కబడిపోతుంది కూడా. ఎవరయితే కాలంలో ఆస్ట్రల్‌గా వెనక్కి వెళ్లగలరో వాళ్లకి అది సులభంగా లభిస్తుంది.

భాగవతము – దీనికి ఆధారము. రాశీ చక్రము. 12 రాశుల చక్రము నిజానికి గురుపరంపర. దీనిని కాలచక్రము అని కూడా అంటాము. ఈ 12 రాశుల యొక్క జ్ఞానాన్ని యితరులకి అందచేయగలిగే గురుతత్వము, లేదా పవర్ లేదా గురుపరంపర మన చుట్టూ అంతరిక్షంలో వున్నది. అది శ్రీమద్భాగవతంలో మనకి 12

స్కంధాలుగా అందచేయబడింది. ప్రతి సద్గురువు జీవిత చరిత్రలో భాగవతాన్ని దర్శించవచ్చు.

మరి యిక్కడ మన లక్ష్యము ఏమిటి? విశ్వఏకీకరణ. మనకి యెందుకండీ, అది పొలిటీషియన్స్ కదా చూసుకునేది. కాదు, అది మనుష్యులే చూసుకోవాలి. ఒక గాంధీ భారతదేశానికి స్వాతంత్ర్యం కావాలి అనుకున్నాడు. ఆ తరువాతే ఆ విధంగా అందరూ కదిలారు. వచ్చేశాక నువ్వు ముఖ్యమంత్రివి అవుతావో, ప్రధానమంత్రివి అవుతావో, లేక ఆఫీసరుగా వుండిపోతావో అది వేరే విషయం. కానీ సంకల్పం నీది కాదు, స్వాతంత్ర్యము రావడానికి. స్వాతంత్ర్యము వచ్చాక ఆ దేశానికి నీవు మంత్రిగా వున్నా, నీవు దాని కోసం కష్టపడలేదు కాబట్టి నీకు దాని విలువ తెలియదు. అర్థము అవుతోంది కదా!

అందుచేత యిప్పుడు ఎలాంటి సమయం వచ్చిందో మీరు కొంచెం మనస్సు పెట్టి ఆలోచించండి. మొబైల్ ఫోన్స్ ద్వారా మీరు ఎక్కడికైనా మాట్లాడవచ్చు. టి.వి.ల లో యెక్కడో యుద్ధం జరుగుతుంటే నువ్వు ప్రత్యక్షంగా చూడగలుగుతున్నావు. ఒక్క సంజయుడే కాదు, యీనాడు ప్రతీ ఒక్కడూ చూడగలుగుతున్నాడు.

ఆ విధంగా భూగ్రహమంతా ఒకటైంది కానీ, మనం ఒకటి కాలేదు. అదే నిజమైన సమస్య. మనకి వచ్చే బాధ ఏమిటీ అంటే ప్రపంచం ఒకటైంది, దానిలో ఉన్న అన్ని సదుపాయాలను ఉపయోగించుకుంటున్నాము, కానీ మన బాధ్యతని మర్చిపోతున్నాము.

ఒక కలెక్టర్ తనకి వచ్చే అన్ని సదుపాయాలను ఉపయోగించుకుంటూ, కలెక్టర్‌గా తీసుకోవాల్సిన బాధ్యత మర్చిపోతే, తీసుకోకపోతే అతనిని కలెక్టర్ పోస్ట్ నుంచి తొలగిస్తారు. దాంట్లో ఎటువంటి దయకి తావు లేదు. నువ్వు న్యూస్‌పేపర్‌లో ప్రపంచం గురించి చదువుతున్నావా, నువ్వు ప్రపంచ మనిషివే, మొబైల్ వాడుతున్నావా, అప్పుడు కూడా నువ్వు ప్రపంచానికి చెందిన వాడివే. అలా ఈ ప్రపంచంలో ఉన్న ఏ సుఖసాధనాలను నువ్వు వాడినా, నీవు ప్రపంచానికి చెందిన వాడివే. యూ ఆర్ ఏ వరల్డ్ సిటిజెన్. ఒక వరల్డ్ సిటిజెన్‌గా నువ్వు వరల్డ్‌కి సంబంధించిన అన్ని సదుపాయాలను ఉపయోగిస్తూ, విశ్వనాగరికుడికి లభించాల్సిన వనరులన్నీ నువ్వు ఉపయోగించుకుంటూ, నువ్వు వరల్డ్ సిటిజెన్‌లాగా ప్రవర్తించకపోతే రెండే జరుగుతాయి. ఒకటి నిన్ను ఈ ప్రపంచం నుంచి తొలగించడం – అది జరగదు. బీర్బల్, అక్బర్ కథలలో అక్బర్, బీర్బల్‌తో 'నన్ను పొగడ'

మన్నాడు. 'సరే' అని పొగడబోతున్నాడు. 'ఆగు, నువ్వు పొగిడితే ఎలా ఉండాలంటే, నేను భగవంతుడికంటే గొప్పవాడిని అనిపించేలా వుండాలి ' అన్నాడు. అది మొదటి కండీషన్. రెండవ కండీషన్ అది అబద్ధం కాకూడదు అన్నాడు.

బీర్బల్ సరే అన్నాడు. నువ్వు కనుక ఫెయిల్ అయితే నీకు ఉరి తప్పదు అని బెదిరించాడు అక్బర్. అయినా సరే అన్నాడు బీర్బల్. సభలో అందరూ ఆత్రుతగా చూస్తున్నారు ఎలా పొగుడుతాడా అని. బీర్బల్ అన్నాడు,' మహారాజా, దేవుడు చేయలేని పని ఒకటి మీరు చేయగలరు, అది ఏమిటి అంటే దేవుడికి ఎవరిమీదైనా కోపం వస్తే తన రాజ్యం నుంచి ఫో అనలేడు, మీకు మాత్రం కోపం వస్తే ఎవరినైనా దేశంలోంచి ఫో అనగలరు' అన్నాడు. అది నిజమే కదా! అంచేత నువ్వు వరల్డ్ సిటీజెన్‌గా అన్నీ వాడుకుంటూ, వరల్డ్ సిటీజెన్‌లాగా నువ్వు ప్రవర్తించకపోతే భగవంతుడు' ఫో అనలేడు'. కానీ ఆయనకి ఒక ఆల్టర్‌నేటివ్ ఉంది. అదేమిటింటే ఈ ప్రపంచాన్నే తీసేయగలడు. సహజంగానే ఆ ప్రమాదం మనకి వద్దు అనుకుంటాము కనుక, మేం కూడా భగవంతుడికి వరల్డ్ సిటిజెన్స్‌మని అర్థం చెప్పుకుంటున్నాము. ఈ ప్రపంచాన్ని మేము కూడా ప్రేమిస్తున్నాము, భారతదేశం నామాతృభూమి. దీనికి మేం చేయగలిగేదేదో ఈ విశ్వఏకీకరణ యజ్ఞం ద్వారా చేస్తాము అనే తీవ్ర సంకల్పంతో యజ్ఞం చేద్దాం.

ఈ యజ్ఞానికి మనం ఆ పేరే ఎందుకు పెట్టుకున్నాము అనేదానికి వివరణ. మన యజ్ఞం పేరేమిటి? గాయత్రీ-లలితా-భాగవత మరియు విశ్వఏకీకరణ మహాయజ్ఞము. దీనిని శక్తివంచన లేకుండా అందరం కల్సి కృషిచేసి విశ్వవ్యాప్తం చేద్దాము.

\- - - - - -

# యజ్ఞము అభీష్ట సిద్ధిదాయకము

కోరికలుండుట తప్పుకాదు. వదలవలసినది వాటి స్వరూపము, సాధనాల నికృష్టత. శ్రేష్ఠమైన కోరికలలో స్వయంహితసాధనేకాక ఇతరుల శ్రేయస్సును గురించి ఆలోచన కూడా కలిసి ఉంటుంది. శ్రేష్ఠమైన కోరికలు నెరవేర్చుకొనుటకు దివ్యద్రష్టా ఋషిసమూహాల అనుభూతుల ప్రయోగశాలలో యజ్ఞము అనే ఒకే ఒక విధానము దొరుకుతుంది. ఈనాడు కామ్యయజ్ఞముల విధానాలు లోపించాయి. అక్కడక్కడ కొన్ని సంకేతాలు మాత్రమే లభిస్తున్నాయి.

పురాణాలలో ముఖ్యముగా అగ్నిపురాణములో రాజ్యప్రాప్తి కొరకు, వ్యాధినాశనము కొరకు, అకాలమృత్యువు నుంచి రక్షించుకొనుటకు, ధర్మ, అర్థ, కామ, మోక్షాల నిచ్చే విధానాలు, ధనప్రాప్తి కొరకు లక్ష్మీ యజ్ఞము, వాటి సిద్ధికి సంబంధించిన మంత్రాలతో నిర్ణయించబడిన హవన సామాగ్రితో చేసిన యజ్ఞము వల్ల సకల కోరికలు తీర్చుకొనే అనేక ప్రయోగాల వివరణ దొరుకుతుంది.

# యజ్ఞము అద్భుత విజ్ఞానము

భౌతికశక్తి, ప్రాణశక్తుల సమన్వయముతో కావలసిన దానిని ఆవిర్భవింపచేయుటలో పురాతన వైజ్ఞానికులు గొప్ప సాఫల్యాన్ని పొందారు. దానికి యజ్ఞాగ్ని అని నామకరణ చేశారు. యజ్ఞాగ్నిని ఉపయోగించుకొనుటకు ఐదు ప్రధాన సాధనాలు ఉన్నాయి.

యజ్ఞాగ్ని = భౌతికశక్తి + ప్రాణశక్తి

**1. యజ్ఞకుండ ఆకృతి :** జ్యామితీయ నిర్మాణము శక్తిధారలను ఆకర్షించుకుంటుంది. అందుకే ఒక మహనీయుడు God geometrisizes అన్నాడు. విభిన్న ఆకృతులలో నిర్మించబడిన యజ్ఞకుండములు విశిష్ట ప్రయోజనాలకొరకు ఉపయోగపడతాయి. వాటిలో ముఖ్యమైనవి- యోనికుండము, అర్థచంద్రకుండము, త్రికోణకుండము, వృత్తకుండము,

సమఅష్టాస్రకుండము, సమషడస్రకుండము, చతుష్కోణాస్రకుండము, పద్మకుండము. ఈ ఆకృతుల వల్ల అందులో ఉత్పన్నమయ్యే వేడిని, కాంతిని అదుపులోకి తెచ్చి వాతావరణములో కావలసిన మార్పులు తీసుకురాగలము.

ఈ ఆకృతులు నవగ్రహాల నుంచి వచ్చే శక్తిధారలకు కేంద్రస్థానములుగా కూడా ఉపయోగపడతాయి. ఉపయోగించుకోగలిగే వ్యక్తి గ్రహదోషాలను నివారించుకొని జాతకంలోని రాజయోగాల సామర్థ్యమును అనేక రెట్లు పెంపొందించుకొనగలడు. అంతేకాక గ్రహాల దిశల ఆధిపత్యాన్ని బట్టి వాస్తుదోషాలను కూడా నివారించుకొనగలడు.

**యజ్ఞకుండ ఆకృతి = శక్తిధారలను ఉత్పత్తి చేస్తుంది.**

**2. సమిధలను ఎన్నుకొనుట :** వేడికి, వెలుతురికి, ఆలోచనలకి మధ్య ఘనిష్ఠ సంబంధము ఉన్నది. అగ్నితత్వము-మానసికతలము (Mental plane) లేక గాయత్రీ మంత్రములో చెప్పబడిన స్వః లోకము. ప్రతి పదార్థములోను, లోపల ఉన్న అగ్ని (లేటెంట్‌హీట్) పదార్థము, జాతి యొక్క స్వభావాన్ని తెలియజేస్తుంది. ఉదా॥కు మానవజాతి యొక్క శరీర ఉష్ణోగ్రత 98.4 డిగ్రీల ఫారెన్‌హీట్.

యజ్ఞకర్త యొక్క కామమనస్సు ( కోరికల, ఆలోచనల కలయిక) బట్టి యజ్ఞములో ఉపయోగించే సమిధలను నిర్ణయించుకోవాలి. ఇది సాధకుని కోరికకు పనిచేస్తుంది. ఆ శ్రేష్ఠమైన సంపదలు పెంపొందించుకోవటానికి మామిడి సమిధలు యజ్ఞంలో వాడితే చాలా మంచిది.

**సమిధలు = కోరికలకు ఆధారము**

**3. హవనసామాగ్రి :** యజ్ఞములో పాల్గొనే వారి కోరికలను బట్టి యజ్ఞములో వేసే హవన సామాగ్రి నిర్ణయించబడుతుంది. వైజ్ఞానిక ప్రక్రియలో ఉపయోగించబడిన హవన సామాగ్రి బాష్పీకృతమై కోరికలు తీరటానికి తగిన వాతావరణాన్ని నిర్మిస్తుంది. ఉదా॥ గుడ్‌నైట్‌కాయిలు వాతావరణంలో నిద్రా భంగాన్ని కలిగించే దోమలను నివారిస్తోంది కదా . ఇది కూడ యజ్ఞప్రక్రియే అని మనం

గమనించాలి. సాధారణంగా ఎండుమిర్చిని అగ్నిలో వేస్తే ఎలాంటి బాహ్య పరిస్థితి ఏర్పడుతుందో అందరికీ తెలిసినదే. అలాగే పరిమళ ద్రవ్యాలు, జీడిపప్పు, ద్రాక్ష, కర్పూరం మొదలైన పదార్థాలు అగ్నిలో ఆహుతివేస్తే వాటి ధూమము మనుషులని ఎంతగా ఆకర్షిస్తాయో కూడా మనకి తెలిసినదే. కష్టసాధ్యమైన పనులకు దైవీ సహకారము ఎంతో అవసరం. విశిష్టదైవీ శక్తులని ఆకర్షించే శక్తి విశిష్ట పదార్థాలకు ఉన్నది.

ఉదా॥ ఆవు నెయ్యి వాతావరణంలో పరిపాలనా సామర్థ్యమును పెంచుతుంది. తులసి పవిత్రతను పెంచుతుంది. బిల్వపత్రాలు సంపదని పెంచుతాయి. నువ్వులు పెద్దల యొక్క పితృదేవతల యొక్క సహాయసహకారాలను లభింపచేయటమేకాక కుటుంబంలో శాంతి, పరస్పర అవగాహనలను పెంచుతాయి. యజ్ఞస్థలములో వెలువడిన యజ్ఞధూమము వల్ల వాయుపరిశుద్ధతే కాక అక్కడ ఉన్న పృథ్వీ, జలము మొదలగు అనేక తత్త్వాలు పరిశుద్ధమౌతాయి. మానవశరీరంలో రోగనిరోధక అణువుల పెరుగుదల ఉంటుంది. అందువల్ల వ్యక్తి ఆరోగ్యము బాగుపడుతుంది. కుందేళ్ళు, ఎలుకల మీద హోమధూమము యొక్క ఈ శక్తిని పరీక్షించి అది వాస్తవమని నిరూపించారు. అంతేకాక యజ్ఞధూమము యొక్క సాత్త్విక లక్షణాలు మేఘాలలో చొరబడి వర్షించి భూమి మీద వున్న అన్నము, ఓషధులలో సత్త్వగుణపరిమాణాన్ని పెంచుతుంది. ఈ విధముగా యజ్ఞము అనేక రకాలుగా పర్యావరణంలో కాలుష్యాన్ని తొలగిస్తుంది.

ప్రతిదినము యజ్ఞము నిర్వహించబడుతున్న ఇళ్ళల్లో అస్వస్థతలు, అనారోగ్యము, వ్యాధులు తగ్గుముఖం పట్టినట్లుగా పరిశోధనలలో వెల్లడయినది. ఎందుకంటే యజ్ఞము వలన స్వచ్ఛమైన, పోషణాయుతమైన, ఔషధీకృత వాతావరణము ఏర్పడటమే కారణము. ఇది మెదడు యొక్క కణాలను వినూత్న పరుస్తుంది. చర్మాన్ని ఉత్తేజపరచి, రక్తాన్ని శుద్ధిచేసి, ఆయా ప్రదేశాలలో రోగకారకమైన క్రిములను పెరగకుండా నిరోధిస్తుంది. అగ్నిహోత్రము అంటే ప్రాథమికంగా ఒక చికిత్సా విధానము. వాతావరణానికి చికిత్స జరిపితే, చికిత్స పొందిన ఆ వాతావరణం మిమ్మల్ని స్వస్థత పరుస్తుంది.

డాక్టర్ హాకిన్స్ ఈ విధంగా తెలియచేశారు. పంచదార, నెయ్యి కలిపి అగ్నిలో కాల్చినందువలన కొన్ని రకాల వ్యాధులను కలుగచేసే సూక్ష్మజీవులను మట్టుపెట్టే ఒక విధమైన ధూమం ఉత్పన్నం అవుతుంది. ఈ పొగ గొంతు దగ్గరవున్న క్రొన్ని గ్రంథులను ఉత్తేజపరచినందువలన ఒక రకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది. ఆ ద్రవం వలన హృదయము, మనస్సు సంతోషంగా ఉంటాయి. పంచదారను మంటలో వేస్తే వచ్చే ధూమము వాతావరణమును శుద్ధిపరచటమేకాక క్షయ, ఆటలమ్మ, మసూచివంటి అంటువ్యాధుల కారకాలైన సూక్ష్మక్రిములను అంతమొందిస్తుంది అంటారు ప్రొఫెసర్ టిల్‌వార్డ్.

యజ్ఞము ద్వారా మానసిక వ్యాధులను నివారించేందుకు ఉన్న అవకాశాలు చాల ఆశాజనకమైనవి. నేటి మానసిక వ్యాధుల నిర్ధారణ, చికిత్సలు ఆధునిక విధానంలో పరిణతి చెందలేదనే చెప్పవచ్చును. మనోసంబంధిత వ్యాధులు మనల్ని ఆవరించాయన్న విషయం అవి పెరిగిన తరువాత మాత్రమే కనిపిస్తాయి. అందువల్లనే, వీటిపైన అంతగా శ్రద్ధ చూపబడటంలేదు. ఆధునిక జీవితవిధానంలోని ఒత్తిడి, సాంఘిక ప్రవర్తనలోని క్రుంగుదల, నైతిక విలువల పతనం మనచుట్టూ వ్యాపిస్తూ మనో సంబంధిత వ్యాధుల పెరుగుదలను ఆందోళన కలిగించేటంతగా చేస్తున్నాయి. ఇలాంటి ప్రమాదకర సమస్యకు యజ్ఞము చక్కని పరిష్కారాన్ని ఇవ్వగలదు. మాదకద్రవ్యాలు, సాంఘిక బానిసత్వము, ఈనాడు పీడిస్తున్న చక్కెరవ్యాధి (షుగర్) హై బి.పీ, కేన్సర్ మొదలైన రోగాలు యజ్ఞోపతీ విధానము ద్వారా నివారించుకోవచ్చును. 1983 డిసెంబరు 3వతేదీన భోపాల్‌లో జరిగిన గ్యాస్‌లీకేజ్‌లో కొన్ని వందల ప్రాణాలు తీసిన విషవాయువులు, ఫ్యాక్టరీకి ఒక మైలు పరిధిలోనే ఉన్న శ్రీసోహన్‌లాల్, యస్. ఖుష్‌వహా మరియు శ్రీ ఎం.ఎల్. రాథోడ్ గారి కుటుంబాలను ఏమీ చేయలేకపోయినవి. వీరు ప్రతిరోజు ఇంటిలో హవనం చేసుకుంటారు. అందువల్ల వీరు ఆసుపత్రిపాలు కాలేదు. 4-4-1985 హిందూ పత్రికలో (వేదిక్‌వే టు బీట్ పొల్యూషన్) ఈ సంఘటన వర్ణించబడినది.

హవనసామాగ్రి = కోరికలకి అనుకూల వాతావరణాన్ని నిర్మిస్తుంది.

**4. మంత్రాల శుద్ధ స్పష్ట ఉచ్చారణ :** శబ్దశక్తిని మంత్రములుగా ఉపయోగించుట భారతీయ ఋషుల వైజ్ఞానికత. ఆకాశములో అన్ని ప్రాకృతిక దేవతాశక్తులు ఉన్నవని ఋగ్వేదం చెప్తుంది.

**ఋచో అక్షరే పరమే వ్యోమన్ ।యస్మిన్ దేవా అధివిశ్వేనిషేదుః ।**

**యస్తన్న వేద కిం ఋచా కరిష్యతి । యఇత్త ద్విదుస్త ఇమే సమాసతే ॥**

**(ఋ.వే.ప్ర.మం. 164-39 )**

**అర్థము:- అక్షరమైన' పరమఆకాశంలో ' దేవతాశక్తులు ఋక్కులుగా నివసిస్తాయి. ఇది తెలియనివానికి ఋక్కులు ఏమి చేయగలవు. ఇది తెలిసినవాడు పరిపూర్ణతలో మునిగిపోతాడు.**

మంత్రము ఉచ్చారణ చేసినప్పుడు శరీరములో కొన్ని చక్రాలు, ఉపత్యకలు జాగృతమవుతాయి. శరీరములో జాగృతమైన ఈ స్పందనలు ఒక విశేషమైన ఛందస్సుగా ప్రకృతిలో ప్రవహించి విశాల విశ్వంలో అనుకూలమైన దైవీశక్తిధారలను సాధకుడి నిర్దేశానుసారము ఆకర్షిస్తుంది. అనుకూల పరిస్థితులు ఏర్పడటానికి చాల ప్రముఖపాత్రను వహిస్తాయి. మంత్రశాస్త్రంలో ముఖ్యంగా గాయత్రీమంత్ర ప్రయోగము యజ్ఞము యొక్క లాభాలను అనేకరెట్లు పెంచుతుంది.

మంత్రము = సాధకుని శ్రద్ధను బట్టి హవన సామాగ్రి ప్రభావాన్ని పెంచుతుంది.

5. **జీవగడియారాలు** (Biological clocks) – **యజ్ఞసమయాలు :** అనుదినము ఈ ప్రపంచంలో జరిగే సూర్యోదయ సూర్యాస్తమయాలు అతి ముఖ్యమైన ప్రభావము కలిగిన సంధిసమయాలు. అవి ప్రాణులపైన బలమైన ప్రభావాన్ని కలుగచేస్తాయి. ఈ సమయాలలో పర్యావరణలో చాల విస్తృతమైన స్థాయిలో మార్పులు ఏర్పడి వాటి బలమైన ప్రభావాన్ని జీవజాలంపైన, ప్రకృతి, పరిసరాలపైన కలుగచేస్తాయి. ఈ విధమైన ఉద్దీపన కలుగచేయబడిన సమయాలకు అనుకూలంగా ఆ సమయాలలో యజ్ఞకార్యక్రమం నిర్వహించటం వలన జీవాధారమైన ప్రాణశక్తి తరంగాలను, మన సౌరమండలం నుండి భూమి మీదకు ఆకర్షించటం జరుగుతుంది.

# యజ్ఞము - మహాయజ్ఞము - మేధా యజ్ఞము

యజ్ఞాలను మూడు రకాలుగా విభజించవచ్చును.

1. వ్యక్తిగత జీవితములో ఉన్నతికొరకు యజ్ఞములు - అన్నమయకోశ జాగరణ

2. సామాజిక జీవితములోని సమస్యలనివారణకొరకు మహా యజ్ఞములు - ప్రాణమయకోశజాగరణ

3. పూర్తి దేశ వాతావరణములోనే మూలభూతమైన మార్పు తీసుకురావటానికి సార్వభౌమస్థాయిలో మేధాయజ్ఞములు - మనోమయకోశజాగరణ

## 1. వ్యక్తిగత జీవితములో ఉన్నతికొఱకు యజ్ఞములు

### అన్నమయకోశ జాగరణ

విధానాలు : అన్నమయకోశాన్ని శుద్ధిచేసి, పుష్టి కలిగించే ప్రక్రియలు ఉన్నాయి. అవి

1) ఉపవాసము 2) ఆసనము 3) తత్త్వశుద్ధి 4) తపశ్చర్య

వీని వలన శరీరంలో వివిధ లోపాలు సరిదిద్దబడతాయి. శరీరంలో అనుక్షణం జరిగే క్రియలలోని హెచ్చుతగ్గులు, శరీర ఉష్ణోగ్రతతోను, గుండెలయతోను, రక్తపోటుతోను ఈ సంధిసమయాలు అనుసంధించబడి ఉన్నాయి. ఈ సంధి సమయాలలో ఉచ్ఛ్వాస-నిచ్ఛ్వాసల పద్ధతి తీవ్రమైన మార్పులకు గురికాబడుతుందనే విషయాన్ని, మన యోగ మరియు నాడీశాస్త్రాలలో ఎంతో ప్రాముఖ్యతను ఇస్తూ వెల్లడి చేశాయి.

ఈ విధమైన భౌతిక, శారీరిక మార్పులు తిరిగి సరిచేయబడు విధానాలు మనిషి యొక్క మానసిక స్థితి పైన ఎంతో ప్రభావాన్ని చూపుతాయి కాబట్టి ఆ సమయంలో చేయబడే యజ్ఞం, ఈ

ప్రకృతిలోని లయకు అనుగుణంగా మానవ శరీరం, మనస్సులు ఒకదానితో ఒకటి సహకరించుకుంటూ, జతగా సమర్థవంతంగా పనిచేసేటట్లుచేస్తుంది.

**నిత్యాగ్నిహోత్రము** : సూర్యోదయ సమయంలో చేసిన యజ్ఞఫలితము వల్ల కలిగిన లాభాలు వాతావరణంలో సూర్యాస్తమయం వరకు చురుకుగా నిలిచి ఉంటాయి. సూర్యాస్తమయంలో చేయబడిన యజ్ఞము వలన ఏర్పడిన వాతావరణం తిరిగి సూర్యోదయం వరకు అవసరమైన అనుకూల పరిస్థితిని అందిస్తుంది. ఈ విధంగా ఒక అనంతమైన, పూర్తి ఉత్తేజంతో కూడిన చికిత్సావలయం, యజ్ఞము జరుగుతున్న ఇళ్ళల్లో ఏర్పడి ఉంటుంది.

ఆవుపేడతో చేసిన పిడకలు : ఆవుపేడతో చేసిన పిడకలలో ఎంతో ఔషధీయ తత్వము ఉన్న విషయము కొన్నివేల సంవత్సరాలుగా మనకు తెలిసి, నిత్యము ఇంటి అవసరాలలో ఉపయోగిస్తూనే ఉన్నాము. ఆవుపేడలో మెథాల్, అమోనియా, ఫినాల్, ఇండాల్, ఫార్మలీన్ వంటి పదార్థాలు పుష్కలంగా ఉండి రోగకారక సూక్ష్మజీవులను నిర్మూలిస్తాయి.

అప్పుడే వేసిన ఆవుపేడలో ఓషధీ గుణాలతోపాటు, రోగనివారక గుణాలు కూడా ఉంటాయి. ఆవు పేడ పిడకలను కాల్చగా వచ్చిన ధూమంలో ఎంతో చురుకైన ఓషధీగుణా లున్నవనేది రుజువైన సత్యము. కొందరు రష్యా శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనల్లో ఆవుపేడకు అణుధార్మికతను నిరోధించే శక్తున్నట్లు తేలింది.

ఆహుతులు : యజ్ఞంలో ఆవు నెయ్యి కలిపిన బియ్యం కొద్దిపరిమాణంలో రెండు ఆహుతులుగా వేయటం జరుగుతుంది. ఆయుర్వేద చికిత్స ప్రకారం ఆవు నెయ్యి బలమును కలిగించి, హృదయానికి ఉత్తేజాన్ని కలిగించేదిగా పరిగణిస్తారు. యజ్ఞములో కరిగి ఆవిరై వ్యాపించిన హోమధూమము ఎంతో ఉత్సాహాన్నిస్తుంది, మంచి ఆకలిని కలిగిస్తుంది. ప్రకృతి చర్యలను సంతులనం చేస్తుంది కూడా. స్వచ్ఛమైన ఆవు నెయ్యి రోగకారక క్రిములను నిర్మూలించి, వాతావరణాన్ని పరిశుద్ధం చేయగలిగే శక్తిని కలిగివుంది మానవాళికి, జంతు, వృక్షజాలానికి ఎంతో సహకరిస్తుంది.

## సూర్యోదయ సమయంలో చేసే యజ్ఞం

**1. అగ్ని ప్రదీపన ఏర్పాటు** : సూర్యోదయానికి పదినిమిషాల ముందు యజ్ఞ పాత్రలో బాగ ఎండిన, ఆవుపేడతో చేసిన పిడక ముక్కల్ని అమర్చండి. పాత్ర అడుగు భాగంలో ఒక పిడక ముక్కను అమర్చి, దానిమీద కర్పూరము లేదా ఆవునేతిలో బాగ తడిపిన వత్తిని వుంచండి. ఆ తరువాత దాని చుట్టూ పిడకముక్కలు అమర్చుతూ ఆహుతులు సమర్పించేందుకు మధ్యలో ఖాళీగా వుండేలా చూడండి. అగ్గిపుల్లగీసి ఆ వత్తిని గానీ, కర్పూరాన్నిగానీ వెలిగించండి. అవసరమైతే ఒక విసనకఱ్ఱ నుపయోగించి మంట అంతటా వ్యాపించేలా, పిడక ముక్కలన్నీ అంటుకునేలా విసరండి.

**2. హవనసామాగ్రి** : రెండుచిటికెళ్ళ శుభ్రమయిన, విరిగిపోని బియ్యం గింజలు, ఒక చిటికెడు డ్రైఫ్రూట్స్ పౌడర్, ఎడమ అఱచేతిలో గానీ, చిన్న పాత్రలోగాని వేసి, రెండుమూడు ఆవునేతి చుక్కలను వేసి బాగ కలిపి రెండు భాగాలుగా విడదీసి వుంచండి.

**3. ఆహుతులు** : సరిగ్గా సూర్యుడు ఉదయిస్తున్న సమయంలో మొదటి మంత్రమయిన **'సూర్యాయస్వాహా'** అని ఉచ్చరిస్తూ ఒక భాగాన్ని తీసి అగ్నికి అర్పిస్తూ **'ఇదంసూర్యాయ ఇదం నమమ'** అని మొదటి ఆహుతి సమర్పించండి. తరువాత **'ప్రజాపతయేస్వాహా'** అంటూ రెండవభాగమును అగ్నికి సమర్పిస్తూ **'ఇదం ప్రజాపతయే ఇదం నమమ'** అని రెండవ ఆహుతిని పూర్తిచెయ్యండి.

ఇలా అర్పించిన ఆహుతి అగ్నిలో పూర్తిగా ఆహుతి అయ్యేటంతవరకు దృష్టిని దానిమీదనే కేంద్రీకరించండి. దీనితో ఉదయపు యజ్ఞము పూర్తి అవుతుంది.

## సూర్యాస్తమయసమయంలో యజ్ఞం

ఉదయపు యజ్ఞపాత్రను శుద్ధి చేసుకొని ఆహుతులకు ఉదయం లాగే హవనసామగ్రిని తయారుచేసుకోండి. సూర్యాస్తమయ సమయంలో **'అగ్నయేస్వాహా'** అంటూ మొదటి భాగం ఆహుతిని

సమర్పించి, వెంటనే **'ఇదం అగ్నయే ఇదంనమమ'** అనండి. ఇదే విధంగా రెండవ ఆహుతిని **'ప్రజాపతయేస్వాహా'** అంటూ సమర్పిస్తూ వెంటనే **'ఇదంప్రజాపతయే ఇదం నమమ'** అని మంత్రాన్ని పూర్తిచెయ్యండి. అగ్నిలో ఆహుతి కరిగిపోయేటంత వరకు దృష్టిని అగ్నిమీదే కేంద్రీకరించండి. దీనితో సాయంత్రము యజ్ఞము ముగిస్తుంది.

వ్యక్తిగత సుఖశాంతులకు, కుటుంబ సమృద్ధికి ఈ యజ్ఞము అద్భుతముగా ఉపయోగపడుతుంది.

## 2. సామాజిక జీవితములోని సమస్యల నివారణకొరకు మహా యజ్ఞములు

### ప్రాణమయకోశ జాగరణ

మనుష్య శరీరములో పదిరకముల ప్రాణములు ఉంటాయి. అందు ఐదింటిని మహాప్రాణములనీ, మరో ఐదింటిని లఘుప్రాణములనీ పిలుస్తారు. 1) ప్రాణము 2) ఉదానము 3) సమానము 4 ) అపానము 5) వ్యానము. ఈ ఐదు పంచప్రాణములు. 1) నాగము 2) కూర్మము 3) కృకలము 4) దేవదత్తము 5) ధనంజయము. వీనిని పంచ లఘు ఉపప్రాణాలు అంటారు. పంచ మహా ప్రాణాలకు ఓజస్సు అనీ, పంచ లఘు ప్రాణాలకు తేజస్సు అనీ పేర్లు.

ప్రాణవిద్యనే హఠయోగము అనీ అంటారు. హఠయోగమునందు ప్రాణపరిపాకము కొరకు

1) బంధము 2) ముద్రలు 3) ప్రాణాయామ సాధనలు చెప్పబడ్డాయి.

యజ్ఞతత్త్వము ఎంత వ్యాపకమో అంత సూక్ష్మము. ఈ ప్రక్రియ యజ్ఞవేదికలలోనే గాక సృష్టిలోని అతి సూక్ష్మ పరమాణువులనుంచి బ్రహ్మాండమువరకు విస్తరించి ఉందని ఋషులు గుర్తించారు. ఈ మహాయజ్ఞ సంచాలకశక్తినే వేదాలలో అగ్ని అని సంబోధించారు.

లక్ష్యరహితమైన, యుక్తముకాని క్రియాకలాపాలకు యజ్ఞములో స్థానము లేదు. ప్రాచీన కాలములో చేసే యజ్ఞముల కర్మకాండ శరీరములో ఉన్న వాయువుల యొక్క అలౌకిక శక్తి సామర్థ్యాలను

సాక్షాత్కరింపజేసి సాధకుడిని అతిసమర్థవంతునిగా చేస్తుంది. అందువలనే ఋషులు ప్రాణవిద్యను తెలుసుకొని యజ్ఞవిధానంలో ఆ సూక్ష్మతను ఉపయోగించుకోవాలని కోరారు. ప్రాణవిద్య యొక్క అనేక సాధనా విధానాలను భౌతిక యజ్ఞ విధానము యొక్క క్రియాకలాపాలుగా అలంకారికంగా వివరించారు.

1. కుడి, ఎడమ నాసికల ద్వారా సూర్య,చంద్ర నాడుల రహస్యాన్ని తెలుపుటయే " పౌర్ణమాస్యేష్టి " విధానము. ఇది తెలియని వాడు యజ్ఞమేమి చేయగలడు? అంటారు గురుదేవులు

2. యజ్ఞము ద్వారా ప్రాణవిద్య వ్రతం తీసుకున్న తరువాత పశుబంధయజ్ఞము చేసేవారు. అనగా సాధకుడు తన పాశవిక ప్రవృత్తులపైన అంకుశము పెట్టుట. ఐదు ఇంద్రియములు, ఆఱవది మనస్సు (పంచకోశసాధన, ఆత్మబోధ) – ఈ ఆఱు పశువుల బంధనమే పశుబంధయజ్ఞము.

3. బాహ్య ఇంద్రియ సంయమనము తరువాత ఆంతరిక, దుష్ప్రవృత్తుల నియంత్రణ ఎంతో అవసరము. ప్రాణ, అపాన వాయువుల సమత్వము లేక ఇడ, పింగళ స్వరములు సమభావముతో నడచినపుడు ఉన్న స్థితి సాధకుడికి సోమయాగ, వాజపేయ యజ్ఞములు చేసే అర్హతను ప్రసాదిస్తాయి.

4. సుషుమ్నా నాడి ద్వారా ప్రాణాలను ఊర్ధ్వగమనము చేయించి దానితోపాటే శరీరములోని వీర్యమును సూక్ష్మీకృతము చేసి శీర్షస్థానమునకు తీసుకెళ్ళి అక్కడ ఉన్న దేవతలకు, ఇంద్రియాలకు ఈ సోమపానము చేయించుటయే వాజపేయ యజ్ఞము. ఆవిధముగా తిరిగి తిరిగి (శత క్రతు) యజ్ఞము చేయుటవలన సాధకుడు ఇంద్రపదవిని పొందుతాడు. అతని ఆధీనములోకి, అన్ని దేవతలు, ఇంద్రియాలు వచ్చేస్తాయి. 'ఇదే సాధకుని రాజసూయ యజ్ఞము.'

5. ఈ విధముగా రాజసూయ యజ్ఞము ద్వారా రాజు అయిన సాధకుడు తన ఆత్మ రూపి రాష్ట్రము, కొరకు లేదా విశ్వసమృద్ధికొరకు అశ్వమేధము చేయగలిగే అర్హత, సామర్థ్యము పొందుతాడు.

**పైన చెప్పిన ఆధ్యాత్మిక, ప్రాణవిద్య యజ్ఞములనే వివరించి సాధకులకు తెలపడానికి వాటి అలంకారిక ప్రదర్శన మాత్రమే ఈ కర్మకాండతో కూడిన యజ్ఞములు. ఆధ్యాత్మిక ఉన్నతిని తెలుపని కర్మకాండ నిష్ప్రయోజనము, నిష్ప్రాణము. ప్రాణవిద్య రహితమైనటువంటి యజ్ఞములద్వారా సాధకుని ఉన్నతి, క్రమము తప్పుటయేగాక " శబ్దములను చదివి జ్ఞానుల మనుకొనేవారి వల్ల " యజ్ఞము అశ్లీలత, పశువధ, మాంసాహారము లాంటి హేయ కర్మలకు కారణమయింది.**

యజ్ఞములలోని బాహ్య కర్మకాండ సాధకుని అంతరికస్థితిని తెలుపుతుంది.

1. యాజకుని శ్రద్ధయొక్క బాహ్య స్వరూపము భార్య.

2. యాజకుని లక్ష్యమే యజ్ఞస్తంభము (యూపము).

3. యాజకుని భార్యను యూపానికి కట్టివేయడమనగా శ్రద్ధ, లక్ష్యముతో కలిసి ఉండాలని అర్థము. అంటే యిడ, పింగళా స్వరములు విధి పూర్వకముగా మేరుదండముతో స్థాపించబడుట. మూడున్నర కాయిల్స్‌లో ఉన్న కుండలినీ శక్తి ప్రతీక యూపముతో కట్టి ఉన్న యాజకుని భార్య.

ఆధ్యాత్మిక యజ్ఞాలలో సోమపానము యొక్క ఉద్దేశ్యము కూడా అలంకారికమే. " అధాః వై సోమో వృష్టి అశ్వస్యరేతః " అనగా సూర్యుని వేడివలన భూమిమీదనున్న నీరు సూక్ష్మరూపమై అంతరిక్షములో తిరుగుటయే సోమవల్లి. ఇదే సూర్యుని యొక్క రేతస్సు. ఇదేవిధముగా శరీరములో ఉన్న ప్రాణరూపి సూర్యుని వేడిలో వీర్యమును ఊర్ధ్వగామి చేసి ఆ సోమపానమును చేయుటకు ఇంద్రుణ్ణి ఆహ్వానించాలి.

భౌతికశక్తి, ప్రాణశక్తుల సమన్వయముతో ఏర్పడే యజ్ఞాగ్ని ప్రాణవిద్యలో క్రింది విధంగా పేర్కొనబడుతుంది.

1. దక్షిణాగ్ని దేహముయొక్క జఠరాగ్ని (బ్రహ్మచర్యాశ్రమము).

2. గార్హపత్యాగ్ని స్థాపన. ఇందులో హవిప్రధానము, హృదయస్థ అగ్నిలో ప్రాణదాన ఆహుతి యొక్క అలంకారిక వర్ణన. ఈ రెండు అగ్నుల వల్ల శరీరము రసయుక్తమై, ప్రాణసంయుక్తమై ఉంటుంది. దీనినే పూర్వకాలంలో గృహస్థజీవితానికి అనుమతిగా ఇవ్వబడేది.

3. ఆహవనీయాగ్ని (వానప్రస్థము) మరియు,

4. ఉత్తరాగ్ను (సన్యాసము) ల సంబంధం మూర్ధిలో ఉన్న జ్ఞానాగ్నితో ఉంటుంది. అక్కడే ఏడుగురు హోతలు యజ్ఞము చేస్తూ ఉంటారు. ఈ నాలుగు అగ్నులతోనే జరామర్య సత్రయాగము జరుగుతూ ఉంటుంది. ఈ విధమైన ఆధ్యాత్మిక యజ్ఞములలో ఆత్మ, పరమానంద స్వరూపమైన పరమాత్మలో తిరిగి, తిరిగి మునిగి లేచుటయే బాహ్య యజ్ఞములలో అవభృత స్నానముగా రూపొందింది. ఈ విధముగా ప్రతి యజ్ఞము తనలో అనేక రహస్యాలను దాచుకొని ఉంది.

ఈ విధముగా సంపూర్ణ ప్రాణవిద్య యొక్క విభిన్న స్థాయిలలో సాధనా రహస్యాలు యజ్ఞవిధానములో నిక్షిప్తమై ఉన్నవి. వాటి విధివిధానాలు సంపూర్ణముగా తెలుసుకొని మానవులు యజ్ఞములు ఆచరించుటవలన అనేక శక్తులు, సిద్ధులు పొందగలగుతారు.

అశ్వమేధ యజ్ఞస్థితిలో ఉన్న సాధకుడు తన ప్రాణరూపి అశ్వాన్ని శరీరంలో ఉన్న సమస్త నాడులలోకి ధ్యాన విజయముకొరకు పంపుతాడు. శరీరరూపి రాష్ట్రములోని నాడులే ప్రాణరూపి అశ్వము యొక్క విచారణ క్షేత్రము. ఎక్కడైనా వికారము ఉంటే, ప్రాణరూపి అశ్వమార్గము అవరోధించబడుతుంది. అదే విధముగా రాష్ట్రములో ఎక్కడైనా వికారరూపి శత్రువు ఉంటే అతడు ప్రాణరూపి అశ్వాన్ని కట్టేస్తాడు. ఇటువంటి పరిస్థితులలో అవరోధాన్ని నివారించుటకు అశ్వమేధకర్త చేసే ప్రయత్నాలే యుద్ధాలు. ఈ యుద్ధాలలో ప్రాణరూపి అశ్వము, వికారరూపి శత్రువుల ద్వారా బంధించి ఉంటే అశ్వమేధము సఫలము కాదు. కాని వికారాలను గెల్చుకొని, అన్ని నాడీసముదాయాలలో నిర్విఘ్న ప్రాణసంచారము చేయించగలుగుతే తనను తాను పూర్తిగా వశము చేసుకున్న సాధకునకు అనేక అతీంద్రియ శక్తులు, లోకలోకాంతరగమనము, ఆత్మబోధ, తత్త్వబోధ స్పష్టమైన వివేకము లభిస్తాయి.

బ్లూప్రింట్ లేకుండా భవనాన్ని ఎలా నిర్మించలేమో ఆధ్యాత్మిక పృష్ఠభూమి లేకుండా ఏ యజ్ఞాన్ని నిర్వహించలేము. దీనిని సాధకులు, ఆత్మవిద్యా పిపాసువులు ప్రాణవిద్యారహస్యోద్ఘాటన ప్రక్రియగా అర్థము చేసుకోవాలి. దీనినే కుండలినీ జాగరణకు ముందు జరిగే ప్రాణోత్థానము అంటారు.

ఈనాటి దేశకాల పరిస్థితులకు అనుగుణ్యంగా సాధకులు ప్రాణాయామ ప్రక్రియలలో క్రింది ఐదింటిని గురుముఖతా నేర్చుకొని అభ్యసించవచ్చు. పుస్తకాలు చదివి స్వయముగా ఎట్టిపరిస్థితులలోను చేసుకోకండి. అందువల్లనే క్రింద పేర్లు మాత్రమే ఇవ్వబడుతున్నాయి.

1. దీర్ఘ ప్రాణాయామము 2. కపాలభాతి 3. భస్త్రిక 4. ఉద్గీథ 5. భ్రామరీ

ఈ విధముగా ప్రాణశక్తిని పుంజుకున్న సాధకుడు అనేకమందిని ప్రాణవంతులుగా మార్చి సామూహిక ప్రయత్నం వల్ల పూర్తి దేశ వాతావరణంలోనే మార్పులు తీసుకురాగలుగుతాడు. గురువుల అనేక సంస్థలు దీనికి ఉదాహరణ. ఇవి మానవుని యొక్క మేధస్సును మారుస్తుంది కనుక వీటిని మేధా యజ్ఞాలు అన్నారు.

## 3. పూర్తి దేశ వాతావరణములోనే మూలభూతమైన మార్పు తీసుకురావటానికి సార్వభౌమస్థాయిలో మేధయజ్ఞములు

### మనోమయకోశజాగరణ

మనోమయకోశమునందలి సాధనలు -

1) ధ్యానము 2) త్రాటకము 3) జపము 4) తన్మాత్ర

ప్రధానంగా కనిపిస్తాయి. ఈ నాల్గింటికీ మనోమయకోశ సాధనలో మహత్వపూర్ణ స్థానము ఉన్నది.

## రాష్ట్రము, దిగ్విజయము - రాజనీతిక శబ్దములు కావు సాంస్కృతిక శబ్దములు

మేధాయజ్ఞాలలో రాష్ట్ర సంఘటనము, దిగ్విజయయాత్ర ఈ రెండు పనులు అనివార్యము. దీర్ఘకాలము నుంచి మనము యజ్ఞీయ సాంస్కృతిక పదములు వాడుటలేదు. కనుక మన ఆలోచనాసరళి వైదిక ఆలోచనలకి అనురూపముగా ప్రవహించుట లేదు. రాజనీతిక సందర్భములో పై రెండు పదాలు వాడుటవల్ల మనస్సులో అనేక సందేహాలు ఉత్పన్నమౌతాయి. యజ్ఞప్రయోజనముకొరకు పై శబ్దముల వాస్తవిక, సాంస్కృతిక సందర్భంలో వాటి అర్థాలు తెలుసుకోవాలి.

**రాష్ట్రము :** భారతంలో రాష్ట్ర పదము ఒక సాంస్కృతిక యూనిట్‌గా పరిగణింపబడుతుంది. రాష్ట్రమే ఉపాస్యము. ఇష్టదేవత, విభిన్న భాషలు, విభిన్న వేషధారణలు ఉన్నప్పటికి భారతం " ఒక రాష్ట్రము " గా పరిగణింపబడుతోంది.

మన ఋషులు సంసారములోని ప్రకృతి ప్రదత్తమైన వివిధతలను చాల సహజంగా స్వీకరించారు.

మనిషి అంతఃకరణములో ఉన్న పరిష్కృత చేతనత్వమును, సాంస్కృతిక ఏకత్వము అనే భావ సూత్రములతో వికశింపచేయటంలో సాఫల్యము పొందారు.

మానవీయ చేతనత్వ విజ్ఞానమర్మము తెలుసుకున్న ఋషులు కేవలము భౌతికాధారాలమీద అల్లుకున్న సంబంధాలు స్థిరముగా ఉండవని తెలుసుకున్నారు. భౌతిక ఆధారాలకు, మాన్యతలకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడు స్వార్థము, ప్రతిస్పర్థ, ద్వేషము, శోషణ మొదలగునవి ఎప్పుడో అప్పుడు మొలకెత్తుతాయి. అందుకే వారు రాష్ట్రీయ భావన శాశ్వతంగా ఉండటానికి సాంస్కృతిక ఆధారాలకు ప్రాముఖ్యత యిచ్చారు. సాంస్కృతిక సూత్రాలను ప్రతివ్యక్తి భావనాత్మక స్థాయిలో చాలా లోతుగా నాటుకునేటట్లు చేసారు. ఈ కారణంవల్లనే ఎన్ని రాజనీతిక మార్పులొచ్చినా మన రాష్ట్రీయ భావనాత్మక ఏకత్వము చెదరలేదు. భారతభూమి నిర్జీవ భూఖండము కాదు. అది " స్వర్గాదపి గరీయసి " తనలో తపోశక్తి, సద్భావనలను బీజములవలె ధారణ చేసి వికశింపగలిగే సామర్థ్యము గలది. అనేకమంది

ఋషుల తపస్సును ధారణ చేయగలిగిన ఈ భూమిలో అటువంటి చోట్ల తీర్థస్థలాలు ఏర్పడ్డాయి. వాటిమీద ఉన్న ప్రజాదరణ, శ్రద్ధ, క్షేత్ర భాషా భేదాలకు అతీతముగా ఉన్నది. ఈ సాంస్కృతిక అవధారణే ప్రతి భారతీయుని రక్తంలో కలసిమెలసి నిరంతరము ప్రవహిస్తోంది.

అయోధ్యలో జన్మించిన రాముడు, కన్యాకుమారిలో, రామేశ్వరాన్ని స్థాపించాడు. బృందావనములోని శ్రీకృష్ణుడు ద్వారకను తన నివాస స్థానముగా ఎంచుకున్నాడు. బెంగాల్‌లో జన్మించిన చైతన్య మహాప్రభువు బృందావనంలో తన ఇష్టదేవతను వెదుక్కున్నారు. కేరళలో జన్మించిన శంకరాచార్యులు నాలుగు దిశలలో నాలుగు మఠాలను స్థాపించి , కాశ్మీరులోని సరస్వతీ మందిర దర్శనం చేసుకుంటేగాని యాత్ర పూర్తి కాదు అని చెప్పారు. ఆయన తన శరీరాన్ని దక్షిణాదిలో ఉత్తరాఖండములో వదలుటకు ఇష్టపడ్డారు. రామేశ్వరం యొక్క దాహము, గంగోత్రినుంచి తెచ్చిన జలము త్రాగితే తప్పతీరదు. రామేశ్వరం, కేధార్‌నాథ్, సోమనాథ్, విశ్వనాథ్, పశుపతినాథ్, మహాకాళేశ్వర్, అమరనాథ్ మొదలగు అన్ని ప్రదేశాలలో భక్తునకు తన ఇష్టదేవతా దర్శనమే లభిస్తోంది. వైష్ణవీదేవి నుంచి కన్యాకుమారివరకు, అంబాజి ( గుజరాత్ ) నుంచి కామాఖ్యా (అస్సాం) వరకు ఒకే మాతృసత్తాకి నమస్కారాలు చేయబడుతాయి.

ఈ భావముతో నిండిన సాంస్కృతిక చేతనత్వమే కాలాన్ని జయించే " భారతము " అనే రాష్ట్రాన్ని తయారు చేస్తుంది. ఇటువంటి రాష్ట్రాన్ని రాజనీతిక, మహత్వ కాంక్షలతో సంఘటితము ఎప్పుడూ చేయలేము. చేయబడదు కూడా. కాని సాంస్కృతిక సూత్రములతో కట్టుబడి ఉన్న ఈ రాష్ట్రము విశ్వానికి ఒకప్పుడు మకుటాయమానంగా ఉండేది. తిరిగి అయి తీరుతుంది. దీనికొరకు కావలసిన రాష్ట్రీయ ఏకత్వ లక్ష్యము, అశ్వమేధములాంటి విరాట్ యజ్ఞ అనుష్ఠానాల ద్వారానే మాత్రమే తిరిగి పొందబడవలసి ఉన్నది.

**దిగ్విజయము :** మేధా యజ్ఞములతోపాటు అవిచ్ఛిన్నముగా దిగ్విజయయాత్ర కలసి ఉంటుంది. దిగ్విజయయాత్ర పూర్తి చేయకుండా, సామూహిక యజ్ఞానికి కావలసిన ఆధారమే లేదు.

విజయము అనే పదము వినగానే ఏదో యుద్ధములో విజయము పొందుట అనే భావము వస్తుంది. దీనికి కారణము మన ఆలోచనా విధానము, దేవసంస్కృతి ఆలోచనా విధానమునుంచి దూరమయి పోవటమే. ఇక్కడ ఆత్మవిజయము-మనోజత్వము, సర్వ శ్రేష్ఠ విజయముగా గుర్తించబడినది. జీవితాన్నే ఒక యుద్ధముగా స్వీకరించి ఆసురీ, పాశవిక శక్తులను జయించుటమే నిజమైన విజయముగా గుర్తించబడుతోంది.

మేధాయజ్ఞ ప్రకరణములో సాంస్కృతిక దిగ్విజయ విధానమే ఉన్నది. దేశకాలపరిస్థితికి అనురూపముగా కొన్ని సాంస్కృతిక అనుశాసనాలను అనివార్యం అని గుర్తించి వాటిని వ్యక్తి వ్యక్తివరకు విస్తరింపజేసేవారు. పాటించవలసిన నియమాలను, నిర్ధారణలను నిర్ణయించేవారు. అన్ని క్షేత్రాలకు తిరిగి వివరించేవారు. ఈ సూత్రాలను తెలుసుకొని ప్రజలు అనుసరించేవారు. ఇది ఒక విశుద్ధమయిన సాంస్కృతిక అభియానము.

విరాట్ స్థాయి యజ్ఞాలయొక్క ఒక ముఖ్యమైన ప్రయోజనము అతివ్యాపకస్థాయిలో నిద్రాణమై ఉన్న మేధను (ప్రజాభిప్రాయము : public openion) జాగృతము చేయుట కూడ.

మానవ మేధస్సు ప్రకృతి రహస్యాలను, తత్త్వదర్శన సిద్ధాంతాలను, శాసన, సమాజసంరచనకు కావలసిన సాహిత్యాన్ని తయారుచేయుట మొదలగు చమత్కారాలను చేయగలుగుతోంది. అందువల్లనే ఋషులు 'న మానుషాత్ హి శ్రేష్ఠతరం కించిత్' (మనుష్యుని కంటే శ్రేష్ఠులు ఈ ప్రపంచంలో అన్యులులేరు) అన్నారు. కానీ ఆత్మసత్తాను ఆవరించిఉన్న తమ కషాయ కల్మషావల్ల మానవుని మేధాశక్తి బయటపడుటలేదు. ఈనాడు ప్రపంచంలో వ్యాపించి ఉన్న అవాంఛనీయపరిస్థితులను నివారించి నవయుగ సృజనవ్యవస్థ తీసుకురావటం అనేది కేవలం తేజస్వి, మేధవాన్ అయిన జాగృతప్రతిభాశాలురవల్లనే సంభవము. ప్రతిభను సమాజ, రాష్ట్ర, విశ్వ స్థాయిలో జాగృతము చేయటానికి అవసరమయిన పరాక్రమము భౌతిక జగత్తునుంచి లభించదు. ఆధ్యాత్మిక జగత్తునుంచి సక్రమముగా చేయబడిన ధర్మానుష్ఠానము వల్ల మాత్రమే పైన చెప్పిన ఉపలబ్ధి సంభవము. దానికి

**అఖండగురుసత్తాలోని ఎనిమిది మంది పరమగురువుల క్రియాకలాపాలు** క్షుణ్ణంగా అధ్యయనం చేసి మీకు నచ్చిన గురుపరంపర సాధనలను మీరు ఆచరించి వీలైనంత ఎక్కువమందికి దానిని అందచేయవలెను.

## శ్రీకృష్ణుడు – శ్రీలలిత

భగవద్గీతానుసారము జీవితాన్ని మలచుకుంటూ లలితా సహస్రనామములలోని రహస్యాలను తెలుసుకొనుట.

### లాహిరిమహాశయ (30–9–1828) – పరమహంస యోగానంద (5–1–1893)

లాహిరీ మహాశయ శ్వాసను ఉపయోగించుకొని పరిణామక్రమములో త్వరత్వరగా ముందుకు వెళ్ళే సాధనా విధానాలు చెప్పారు. ఎనిమిదన్నర గంటల కాలం సాధన చేసిన వెయ్యిక్రియలు యోగికి ప్రకృతి సహజమైన పరిణామంలో వెయ్యి సంవత్సరాలలో వచ్చే ఫలితాన్ని ఒక్కరోజులో కలిగిస్తాయి; 3,65,000 సంవత్సరాల పరిణామం ఒక్క సంవత్సరంలోనే వస్తుంది. ఈ ప్రకారంగా 10లక్షల సంవత్సరాలలో ప్రకృతి తీసుకువచ్చే ఫలితాన్నే క్రియాయోగి, ప్రతిభావంతమైన స్వయంకృషితో మూడేళ్ళలో సాధించగలడు. అయితే, గాఢంగా వికాసం సాధించిన యోగులు మాత్రమే క్రియాయోగమనే అడ్డదారి త్రొక్కగలరు. అటువంటి యోగులు, ఒక గురువు మార్గదర్శకత్వంలో, గాఢసాధనవల్ల జనించే శక్తికి తట్టుకోవటానికి తమ శరీరాన్ని మెదడుని జాగ్రత్తగా సిద్ధం చేసుకుంటారు. ( ఒక యోగి ఆత్మకథ– పేజి 309 నుంచి)

### శిరిడీసాయి (28–90–1835) – సత్యసాయి (23–11–1926)

శివ, శక్తుల కలయిక శిరిడిసాయి – సత్యసాయి. లక్ష్యమును సాధించే వరకు శ్రద్ధ–సబూరిని పెంపొందించుకోమనే సందేశాన్ని ఇచ్చారు.

## శ్రీరామకృష్ణపరమహంస (18-2-1836) - శారదామాత (30-9-1853)

నవసన్యాస దీక్షకు వీరు నాంది ప్రస్తావన చేశారు. మతసాంప్రదాయాన్ని పునరుద్ధరించి, సన్యాసదీక్షాపరులకు దానిని నిలయం చేశారు. లుప్తమైపోతున్న దేవతా సాక్షాత్కారాల సాధన చేసి సర్వదేవతలను మూడు, మూడు రోజులలో ఒక్కక్కరిని దర్శించుకున్నారు. సన్యాసము అంటే దైవీశక్తులతో పూర్తిగా న్యాసము చెందుట అని నిరూపించారు.

## శ్రీయోగి అరవిందులు (15-8-1872) - శ్రీమాతామిర్రా (21-2-1878)

భారతదేశము యొక్క మాతృతత్త్వాన్ని, మాతృశక్తిని గుర్తించటం ఆయన సాధన యొక్క పరమార్థము. మనోయోగసాధనతో అమృతత్వవిద్య సాధనగా సావిత్రీ ఉపాసనతో అమృతత్వాన్ని భూమి మీదకు దింపారు. 1926 నవంబర్ 23వతేదీన శ్రీకృష్ణచేతనత్వం భూమి మీదకు దిగింది అని తెలిపిన మహనీయుడు ఆయన. ఆ రోజునే భగవాన్ శ్రీసత్యసాయి అవతరణ జరిగింది. మాతామిర్రా అన్నివిధాలా ఆయన సాధనకు సహకరించింది.

## శ్రీరమణమహర్షి (30-12-1879) - జిల్లెళ్ళమూడి అమ్మ (28-3-1923)

వీరు గురుపరంపరకు మూలభూతమైన సమన్వయ కర్తలు. "నీవు నిరంతరం నీ ఆత్మతత్త్వంలోనే జీవించు - ద్రష్టాస్థితిలో చూస్తూ ఉండటం నేర్చుకో " అని వీరు అలా జీవించి చూపించారు.

## బ్లావెట్స్కీ (12-8-1881) - సి.వి.వి. (4-8-1868)

బ్లావెట్స్కీ వ్రాసిన గుప్తవిద్య పరిణామక్రమము గురించి తెలిపింది.

సి.వి.వి. పరిణామక్రమములో సాధకుడు ఎక్కడ ఉన్నాడు అనేది తెలుసుకోవటానికి నమస్కారమ్స్ మాస్టర్ సి.వి.వి. అనే ధ్యానవిధానాన్ని అందించారు.

## శ్రీరామశర్మ ఆచార్య (20-9-1911) – మాతాభగవతీదేవి (20-9-1926)

భారతదేశము యొక్క మాతృతత్వాన్ని విశ్వమాతగా గుర్తించి గాయత్రీమంత్రము మరియు యజ్ఞముతో ఆయన ముందుకు వెళ్ళారు. సాధన యొక్క పరాకాష్ఠగా కుండలినీ జాగరణ పంచకోశసాధన, త్రిగంధివేధనల యొక్క సాధనలను మానవజాతికి అందించారు.

పరమపూజ్య గురుదేవుల జీవితములోని ప్రతిక్షణము సంస్కృతి సేవలో హోమము చేయబడే మహాయాజ్ఞికుని జీవనము. ఈ సంధికాలముయొక్క విషమ పరిస్థితులలో, మహా వినాశనము యొక్క ప్రచండ ప్రభంజనము ఎదురుగా నిల్చుని ప్రతి వ్యక్తి మనస్సులో సత్యయుగ నవ సృజన తరంగాలు ఉత్పత్తి చేశారు. 21వ శతాబ్దము ఉజ్జ్వల భవిష్యత్తనీ ఘోషించారు.

పైన చెప్పిన గురుపరంపరలోని ఏ ఒక్క గురు సాధననైనా తీవ్రంగా చేయగలిగితే అది మనలను జగజ్జనని శ్రీ మహాయోగీశ్వరీదేవీ సహిత అఖండ గురుసత్తా సాన్నిధ్యానికి తీసుకువెళ్తుంది. మేధా శబ్ద అర్థము అగ్నిహోత్రమని కాదు. అసలు అర్థము విద్యుత్. మనుష్యులలో దీని పరిమాణము ఎంత ఎక్కువ ఉంటే అంత " మేధావి " అనబడతారు. నరాలు, కండరాల మధ్య విద్యుత్ రూపములో గెంతే మేధయే మస్తిష్కము యొక్క విలక్షణ ప్రతిభగా రూపొందుతుంది. ఓజస్విత, మనస్విత, తేజస్విత రూపముగా " మేధ " యొక్క గుణగానమే జరుగుతుంది. సాధారణంగా మస్తిష్క విద్యుదావేశములోని 83 శాతము నిరర్థకముగా ఉండిపోతుంది. దైనందిన జీవనములో నిత్య క్రియాకలాపాలలో దానిని ఉపయోగించుకొనకపోవటంవలన బహుమూల్యమైన సమృద్ధి, సఫలతలు దైవీవిభూతులు, నిద్రాణ స్థితిలోనే ఉండిపోతున్నాయి. దీని జాగృతమైన స్థితే బ్రహ్మతేజము. ఇదే బ్రహ్మవర్చస్సు. అశ్వమేధయజ్ఞం నిద్రాణమై ఉన్న ఈ శక్తినే సమిష్టి స్థాయిలో జాగృతం చేస్తుంది. పృథ్వి వాతావరణం మొత్తం మార్చాలంటే సూక్ష్మజగత్తులో పరిపూర్ణమైన మార్పు తీసుకురావాలి. సమిష్టిగత మనస్సును (కలెక్టివ్ కాన్షస్‌నెస్) మార్చాలి. మేధాయజ్ఞాలు ఈ పనినే చేస్తాయి. యజ్ఞములు భౌతికశక్తిని, ప్రాణశక్తిని కలిపే ప్రయోగాలు. దీనివల్ల ప్రతిభాజాగరణ జరిగి జాగృతమైన ప్రతిభ సూక్ష్మ జగత్తులోని వాతావరణాన్ని మార్చి శ్రేష్ఠ ఆలోచనా తరంగాలకు జన్మనిస్తుంది.

వినాశనము వైపుకు తీసుకువెళ్ళే ఇటువంటి పరిస్థితులలో అసంభవాన్ని, సంభవము చేసే ప్రతిభలు జన్మిస్తాయి. మేధాయజ్ఞముల ప్రేరణ, ఈ ప్రతిభలను జాగృతముచేసి ఈనాడు వ్యాపించి ఉన్న దుష్ప్రవృత్తులను నాశనము చేయగల్గే ఒక విశాల జనసముదాయము సామూహికముగా జనచైతన్యమును తయారు చేస్తుంది

ఈనాడు యుగసంధి కాలములో ఉన్నాము. సంధికాలములోని కర్తవ్యములు, బాధ్యతలు మిగతా సమయాలలో కంటే భిన్నముగా ఉంటాయి.పరీక్షా కాలములో విద్యార్థి జీవితవిధానము ఎలా మారిపోతుందో, అదేవిధముగా ఈ యుగసంధి కాలములో మానవ జీవితము అలా మారిపోవాలి. ఈ కాలములో ప్రతీవ్యక్తి తన అచరణలో మూడు ముఖ్యమైన దిశానిర్దేశక సూత్రాలను ఆధారంగా నిర్ణయించుకోవాలి. చాలామంది గురువులు ఈ యుగసంధి కాలాన్ని ప్రసవకాలంగా కూడా వర్ణిస్తారు.

1. మీనయుగ లక్షణాలైన విశ్వాసము మరియు అథారిటీ యొక్క ప్రాబల్యము తగ్గి కుంభయుగ లక్షణాలైన వ్యక్తిగత అవగాహన, ప్రత్యక్షజ్ఞానానికి ప్రాధాన్యత ఇవ్వబడుతున్నది. మీన, కుంభరాశుల శక్తిధారల ప్రభావాలవలన శరీరంలో తదనుగుణ్యమైన మార్పులు వస్తున్నాయి. కుంభయుగ శక్తిధారలకు స్పందించగలిగే కణములు, శరీరములలో పొందుపరచబడుతున్నాయి. అవి డయాబిటీస్, బీ.పీ., మరియు కాన్సర్ మొదలగు దీర్ఘకాలిక వ్యాధులుగా కన్పిస్తున్నాయి.

2. ప్రపంచయుద్ధాలు మరియు ఈనాడు జరుగుతున్న రకరకాలైన భౌతిక, కామమయ, మానసికతలంలోని సంఘర్షణలు, ప్రాణుల శరీరాలచుట్టూ ఆవరించియున్న వెబ్‌ఆఫ్ ది ఈథెరిక్ మాటర్‌ను చించివేయు ప్రక్రియ ఋషులద్వారా ప్రయోగించబడుతున్నది. ఈ పొర తొలగటంవలన భవిష్యత్తులో, పరిపూర్ణ అవగాహన గల్గిన వాతావరణము మానవుల మధ్య సౌభ్రాతృత్వము వికసింపబడినా, ప్రస్తుతము సంతులన ఏర్పడక తద్వారా ఏర్పడే సమస్యలు, ఇవి ఎందుకు జరుగుతున్నాయో తెలియని అజ్ఞానం వలన ఏర్పడిన సమస్యలు ఈనాడు మానవజాతిని, ఒక విషవలయంలోకి తోస్తున్నాయి.

3. కొన్ని విశేష కారణాల వలన భూగ్రహానికి దూరమైన 'గురు' పరంపర, తమ మౌనాన్ని విడనాడటమే కాక, పృథ్వీమీద స్వర్గావతరణకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికొరకు వారి శిష్యులు ముందుగానే భూమ్మీద అవతరించి వారి రాకకు తగిన సన్నాహాలను చేయుచున్నారు.

ఇదంతా కాకుండా పృథ్వీగ్రహ పరిణామక్రమములో, భాగంగా అనేక నక్షత్రాల శక్తిధారల అవతరణ పృథ్విపై జరుగుచున్నది. దీనివలన, ఇదివరకు అసంభవమనిపించేటటువంటి అనేక అద్భుతాలు సహజంగానే ఈనాడు సంభవాలు కావచ్చు. కావల్సిందీనాడు మానవజాతి కీ విషయాన్ని తెలిపి తదనుగుణ్యమైన ప్రేరణ నిచ్చుటయే. యజ్ఞవిధానములోని మేధాయజ్ఞాలు ఈ విశేష శక్తిధారలను మానవుని మేధస్సులోకి తిన్నగా దింపుతాయి.

## "మేధ" సంబంధమైన కొన్ని భ్రాంతుల నివారణ

యజ్ఞ ప్రకరణంలో మేధా యజ్ఞాల స్థానము చాల మహత్వపూర్ణమైనది. వేరు వేరు కాలాలలో "మేధ" శబ్దానికి భిన్న, భిన్న అర్థాలు ఇవ్వబడ్డాయి. మధ్యకాలంలో తమ స్వార్థాన్ని సిద్ధింపచేసుకొనడానికి ధర్మమనగా ఏమిటో తెలియని కొందరు, 'మేధ' శబ్దానికి బలి అని అన్వయము చెప్పి యజ్ఞాలమీద తమ కలుషితమైన ముద్రవేశారు. యజ్ఞములలోని పశువధ సాధకుని పాశవిక వృత్తులపైన నియంత్రణగా తెలుసుకోవాలి. 'అజైర్యష్టవ్యం' అనే వాక్యాలలో మనుష్యుని కామవాసన ప్రవృత్తిని నియంత్రణ చేయడమే అని అర్థము. అదే విధముగా 'అవిహనన' అంటే గొఱ్ఱెను బలి యిచ్చుట అని గాక సూర్యమార్గ భేదనము అని అర్థము. శృతివాక్యము కూడ 'సూర్యద్వారేణ తే విరజా ప్రయాంతి' అనగా మోక్షము కోరుకునేవారు సూర్యద్వారము గుండా ప్రయాణిస్తారు. కాని ఆధ్యాత్మవిద్యాశూన్యులయిన మనుష్యుల చేతిలోకి కర్మకాండ వచ్చినపుడు మేకలను, గొఱ్ఱెలను బలి (అజ మేధము, అవి మేధము) ఇవ్వాలనే అర్థాన్నే తీసుకున్నారు తప్ప అవి అతి ఉచ్చ సాధనా సంకేతాలుగా తీసుకోలేదు. ఇంతేగాక యజ్ఞములలో ఆవులను (గోవు) , గుఱ్ఱము (అశ్వము) లను వధించుట ప్రారంభించారు. నిజానికి 'గో' తాత్పర్యము వాణి లేక మాట. వాణి అనగా కామధేనువు.

దీనివల్లనే సంసారములో కావలసిన పనులు చేయబడుచున్నాయి. 'వాచామే విశ్వ భేషజం' - నామాటే విశ్వానికి ఔషధి. ఔషధిగా మారటానికి పదార్థాన్ని అనేక రకాలుగా నలిపి, కాచి పుటము పెట్టి, భస్మీకృతము చేస్తారు. కాని మన వాణి సంసారానికే మహౌషధిగా మారాలంటే దానిని ఎన్ని రకాలుగా సాధించవలసి ఉన్నదో కదా! ఈనాటి వివేక ప్రధాన యుగములో ఋషులు యజ్ఞాలను ఎలా "దర్శించారో" తెలుసుకోవటం చాల అవసరము.

'మేధ' శబ్దాన్ని అర్థము చేసుకుందాం - మేధశబ్దము యజ్ఞము యొక్క పర్యాయవాచకము. దానికి ఒక అర్థము వధ అని కూడ ఉంది. కాని శాస్త్రాలలో ఆ అర్థములో దాని ప్రయోగము వర్జితము. అశ్వమేధములాంటి మహత్తర ప్రయోగానికి, ఆ స్థాయికి సరిపడే భావాన్నే తీసుకోవాలి. ద్వేషము, హింస, క్రూరత్వము మొదలగువాటిని శాస్త్రాలు 'అయజ్ఞేయము' అన్నాయి. అందువల్ల యజ్ఞ సందర్భములో హింసాత్మక ప్రయోగాన్ని ఒప్పుకోలేము.

'మేధ' శబ్ద వ్యుత్పత్తి మిధ్, మిద్, మేధ్, మేద్ ఆది ధాతువులతో సంబంధించినదిగా నిర్ణయించారు. వీటి అర్థాలు కలుసుకొనుట, కలుపుట, తెలుసుకొనుట, ప్రేమించుట, పట్టుకొనుట. మేధ అనే పదానికి అర్థము బుద్ధిబలము, శక్తి, యజ్ఞము మొదలైన అర్థాలు చెప్పబడ్డాయి. మేధాపదము యజ్ఞము, అర్పణ, రసము, సారము, పూజ్యమైన, పవిత్రమైన అర్థాలలో కూడ ఉపయోగింపబడుతుంది.

వేదవాఙ్మయములో నాలుగు రకాల మేధ యజ్ఞాలు బహుళ ప్రచారంలో ఉండేవి.

1. సర్వమేధము 2. నరమేధము 3. గోమేధము 4. అశ్వమేధము.

**1. సర్వమేధము :** స్వయముగా సంపాదించిన సంపద, ప్రతిభ, ఆయువు సమిష్టి సత్ప్రయోజనాలకొరకు పూర్తిగా సమర్పణ చేయుట. స్వంతానికి ఏమి ఉంచుకొనకుండా ఉండుట. హరిశ్చంద్రుడు, వాజశ్రవస్ లాంటివారు ఆ కాలములో సమయానుకూలముగా సర్వమేధయజ్ఞాలు చేశారు.

**2. నరమేధము :** అనగా తపస్సంపన్నమైన జీవనవిధానము అలవాటుపడిన లోభ, మోహ, అహంకారములాంటి కుసంస్కారాల పరిత్యాగము చేసి. పుత్రేషణ, విత్తేషణ, లోకేషణ లాంటి కోరికలనుండి విముఖులగుట. జీవన విధానాన్ని తపోమయం చేసుకొనుట, ఆలోచనలలో ఉదారత్వము పెంచి సత్యజీవన వ్యవహారాలలో ఆత్మీయతను నింపుకొనుట.

**3. గోమేధము :** నిద్రాణమై ఉన్న సత్ప్రవృత్తుల జాగరణకొరకు స్వాధ్యాయ, శిక్షణా కౌశలను పెంచుకొనుట, వ్యక్తి సమాజములో దైవీ గుణములు పెంచుట.

**4. అశ్వమేధము :** వ్యక్తిగత, సమిష్టిగత సామర్థ్యాలను బలవంతంగా దేశనిర్మాణముకొరకు ఉపయోగించుకొనే ప్రక్రియ. సంచితకుసంస్కారాలు, క్షుద్రప్రయోజనాలకొరకు జీవించమని చెప్తుంది. కుత్సితమైన లోక ప్రవాహం స్వజనుల కోరిక కూడ ఈ దిశవైపే తోస్తుంది. సమస్త అవరోధాలను అధిగమిస్తూ లభించిన సామర్థ్యాన్ని అతి తక్కువగా కుటుంబ నిర్వహణకొరకు ఉంచుకొని మిగిలినదంతా సమాజ శ్రేయస్సు కొరకు ఉపయోగిస్తాము" అనే వ్రతము తీసుకొనుట అశ్వమేధము.

అశ్వము గతిశీలత, శౌర్య, పరాక్రమాలకు చిహ్నము. మేధా అనే పదము మేధాశక్తి, శ్రేష్ఠబుద్ధికి ప్రతీక. అందువల్ల అశ్వమేధము యొక్క సహజ అర్థము 'శౌర్యపరాక్రమము, కళ్యాణకరమైన మేధాశక్తుల సంయోగ సంగమము'.

'అశ్వము' క్షాత్రశక్తికి, 'మేధా' బ్రహ్మతేజస్సుకు ప్రతీక అయినపుడు వీటి సంయోగము ఒక పవిత్ర, మహత్తరమైన యజ్ఞకర్మగా మారటంలో ఆశ్చర్యమేముంది?

శ్రేష్ఠ ప్రయోజనములకొరకు సమర్పిత పురుషార్థము, ఉత్కృష్ట ఆలోచనా శక్తుల సంయోగమే ఒక ఆదర్శ సమాజాన్ని, నూతన రాష్ట్రాన్ని నిర్మించగలదు. అందువల్ల రాష్ట్ర నిర్మాణాన్ని అశ్వమేధము అన్నారు. (రాష్ట్రం వ అశ్వమేధః – శత. 13-1-6-3) శతపథ బ్రాహ్మణములో అనేకసార్లు " అశ్వమేధేన యజేత్ " అనే వాక్యము పునరావృతమవుతుంది. దీని అర్థము అశ్వమేధము ద్వారా

పూజించండి అంటే శౌర్యము, మేధాశక్తి సంయోగముతో పూజ చేయండి. పురుషసూక్తంలో "యజ్ఞేన యజ్ఞమయజంత దేవా" అనగా దేవతలు యజ్ఞము ద్వారా యజ్ఞమును పూజించారు. స్పష్టముగా శ్రేష్ఠకర్మలు చేయటానికి ఉద్దేశ్యాలుకూడ యజ్ఞమయముగా ఉండాలి. సాధనాలు కూడ సుసంస్కారవంతముగా ఉండాలి. క్రియాభావ సంకల్పములు కూడా యజ్ఞస్థాయిలో దేవతుల్యముగా ఉండాలి.

వ్యక్తిరూపి రాష్ట్రములో జరిగేది సమిష్టిగత రాష్ట్రములో జరుగుతుంది. ' రాష్ట్రం వా అశ్వమేధః' లో ఈ రహస్యమే చెప్పబడి ఉన్నది. అశ్వమేధయాజకులు తమ ఇంద్రియాల మీద దుష్ప్రవృత్తుల మీద విజయాన్ని సాధించవలసి ఉన్నది. అలా చేసినప్పుడే అశ్వమేధము యొక్క ఆధ్యాత్మిక ఫలితార్థమైన ప్రాణవిద్య యొక్క రహస్యాత్మిక లాభాలు వారివారి జీవితాలలో దేదీప్యమానంగా వెలుగుతూ కనిపిస్తాయి. రెండు ప్రయోజనాల కొరకు యజ్ఞాలను ఉపయోగించుకొనేవారు. కర్మకాండలు కంటికి కనిపించే ప్రక్రియలు మాత్రమే.

1. యాజకుడు తీసుకొన్న సంకల్పాల సుసార్వజనిక **ఘోషణగా** ఈ యజ్ఞ ఆయోజనాలు చేయబడేవి.

2. మూర్ధన్య పురోహితులద్వారా వ్యాపకమైన విశాల జనసమూహానికి మహత్వపూర్ణ ప్రయోజనాన్ని సాధించటానికి **సామూహిక దీక్షగా** యజ్ఞప్రక్రియలను ఉపయోగించేవారు.

యజ్ఞవివేచనలో ఉపయోగించబడిన రెండు శబ్దముల అర్థములను అనర్థము చేసి పెట్టారు. "మేధ" అనే పదానికి అర్థము సమర్పణ లేక సంఘటన, కాని వధించుట అనే అర్థముకూడ ఉన్నది. కాని యజ్ఞాల దర్శనము తెలుసుకొనినవారు సమర్పణ అనే భావము తీసుకుంటారు తప్ప, హత్యాకాండకు అనుమతిగా తీసుకోరు. ఈ పదాల ప్రయోగములో అశ్వము, గోవు, నరుడు అనే పేరుగల ప్రాణులను వధించి హోమము చేయాలి, అనే అర్థము వచ్చేటప్పటికి యజ్ఞ పృష్ఠ భూమిలో అశ్వము – శక్తి, వైభవాన్ని, గో– ఇంద్రియాలను, నరుడు – వ్యక్తిత్వాన్ని పవిత్రము చేసుకొని ఈశ్వరార్పణ చేయుటే ఇక్కడ వాస్తవిక తాత్పర్యము.

ఈ ప్రసంగములోనే "ఆలభన" అనే పదము కూడా వాడబడింది. దీని అర్థము వధించుట లేక స్పర్శ అని అర్థము. యజ్ఞమునకు ఇంకొకపేరు " అధ్వరము" అంటే హింస లేని కర్మ అని అర్థము. అటువంటప్పుడు రక్తపాతము జరిగే అవకాశము ఎక్కడ ఉన్నది? అటువంటి పరిస్థితులలో పశువులను లేక మనుష్యులను చంపి అగ్నిలో హోమము చేయుట అనేది ఎంత బుద్ధిహీనతో ఆలోచించండి. ఇటువంటి కూడని పరిస్థితులను చూసే బుద్ధుడు, మహావీరుడు లాంటి ఆత్మలువచ్చి ఈ వికృతి అంకురిస్తున్నప్పుడే పీకిపారవేశారు. పంచ తంత్రములో ఈవిధముగా చెప్పబడినది.

'వృక్షాన్ ఛిత్వా పశూన్‌హత్వా కృత్వా రుధిర కర్దమమ్ యద్యేవం గమ్యతేస్వర్గంనరకం కేనగమ్యతే'

అనగా పశువులను హింసచేసి స్వర్గానికి వెళ్తామంటే మరి నరకానికి వెళ్ళే దారేమిటి?

## వైదికీ హింసా హింసా న భవతి

యజ్ఞములలో జరిగే పశుహింస హింసకాదు. వేదోక్తము కనుక ఇందులో ఏమీ దోషము లేదు అని పైన చెప్పబడిన ఉక్తికి అర్థము. కానీ ఈ అర్థము ఏవిధముగాను బుద్ధి, వివేకము సంగతముకాదు. దీని నిజమైన అర్థము తెలుసుకొనుటకు పూర్వాగ్రహము వదలి ఆలోచించవలసిన ఉన్నది.

ముందు వైదికీ అనే శబ్దముగురించి తెల్సుకుందాం.' భౌతికీ 'అంటే భౌతిక పదార్థాలకు సంబంధించిన విజ్ఞానము లేక అనుశాసనము. నైతికీ అంటే నీతి విజ్ఞానము లేక నీతితోకూడిన అనుశాసనము, ఆత్మికీ అంటే ఆత్మవిజ్ఞానము లేక ఆత్మచేతనకు సంబంధించిన అనుశాసనము. ఇదే క్రమములో వైదికీ శబ్దానికి అర్థము వేదవిజ్ఞానము లేక వేదవిహిత అనుశాసనము. వేదము అనగా జ్ఞానము యొక్క సర్వోచ్చస్థాయి. ఋషుల ఆత్మానుభూతితో అవతరించిన జ్ఞానమే వేదము. అనుభవజన్య , అనుభూతి జన్యజ్ఞానము ఎప్పుడూ శ్రేష్ఠమని చెప్పబడుతుంది. ఆత్మచేతన, బ్రాహ్మీచేతన అతి ఉచ్చస్థాయికి వెళ్ళి పొందిన అనుభూతి శ్రేష్ఠతమము అని చెప్పుటలో తప్పు లేదుకదా!

సామాన్య భావసంవేదన కలిగిన వ్యక్తే హింసచేయటము అటుంచి హింసను దూరంనుంచి చూడటానికి కూడా ఇష్టపడదు. అటువంటప్పుడు ఉచ్చతమ భావసంవేదనల అనుభూతిలో పైన చెప్పబడిన ఉక్తి అర్థము హింసని సమర్థిస్తున్నట్లు తీసుకొనలేము. వైదిక సందర్భములో కొన్నిచోట్ల హింసాపదమైన శబ్దములు ప్రయోగించబడినప్పటికీ వాటిని హింస అనే అర్థములో తీసుకొనకూడదు.

అన్ని భాషలలోనూ అనేక అర్థాలు వచ్చే శబ్దాలు ఉంటాయి. కావ్యాలలో వాటి ఆలంకారిక ప్రయోగముకూడ చేయబడుతుంది. ఒకప్పుడు సహజముగా వాడుక భాషలో కూడ అవి ప్రయోగింపబడుతాయి. కాని సందర్భానుసారము అక్కడ ఒకే అర్థాన్ని తీసుకుంటాము కాని అనేకార్థాలు తీసుకోము. విపరీతార్థాలు తీసుకొనటం మన అజ్ఞానము లేక భాషకి అన్యాయము చేయుట అవుతుంది.

భాష – భావనలు, ఆలోచనలను స్పష్టముగా వ్యక్తము చేయటానికి ఉపయోగపడుతుంది. భాషను మనస్సును రంజింపచేయటానికి హాస్యానికి కూడ ఉపయోగించుకొనవచ్చు. కాని అనర్థమూలకముగా, విపరీతార్థము వచ్చేటట్లు ఉపయోగించకూడదు.

ఉదా: మహిషి అనే శబ్దానికి అర్థము రాణిఅనీ, గేదె అని అర్థముంది. అందువల్ల ఎవరైన మహారాజు సభకు వెళ్ళేముందు రాజమహిషిని కలుసుకొని వస్తున్నారు. అంటే ఇక్కడ రాజమహిషీ అంటే, మహారాణి అని అర్థము. కాని ఎవరైనా దీనికి రాజుద్వారా పోషించబడుతున్న గేదెను కలుసుకొని వస్తున్నారనుకుంటే అతని బుద్ధినిగురించి ఏమనుకోవాలి?

**ఆలభన :** ఆలభన అనే శబ్దానికి అర్థము స్పర్శ, పొందుట, వధించుట. కాని వేదాలలో వధ అనే అర్థము తీసుకొనకూడదు. ఉదాః

**బ్రాహ్మణే బ్రాహ్మణం ఆలభేత క్షత్రాయ రాజన్యం ఆలభేత ।**

అనగా బ్రాహ్మణత్వము కొరకు బ్రాహ్మణునితో సహవాసం చేయండి. శౌర్యము కొరకు క్షత్రియునితో సహవాసం చేయండి.

ఇక్కడ అలభేత అనే పదానికి వధించుట అనే అర్థము తీసుకుంటే బ్రాహ్మణత్వము కొరకు బ్రాహ్మణుని వధించు, శౌర్యము కొరకు క్షత్రియుని వధించు అని అర్థముకూడ వస్తుంది. ఇటువంటి అనర్థాలు జరుగకుండా ఉండటానికే “ వైదికీ హింసా హింసా నభవతి ” అని అన్నారు.

బలి : ఈ శబ్దాన్ని కూడ వధ అనే అర్థములో ఉపయోగించటం మొదలెట్టారు. నిజానికి దీని అర్థము. 1. ఆహుతి లేక బహుమతి 2. నిత్యము ఆహారము యిచ్చుట 3. పూజ, ఆరాధన 4. ఉచ్ఛిష్టము 5. దేవతలకు అర్పించిన నైవేద్యము 6. సుంకము లేక పన్ను 7. వింజామరాలకి ఏర్పరిచే కఱ్ఱ 8. బలిచక్రవర్తి (ప్రహ్లాదుని మనుమడు)

ప్రాచీన వాడుక భాషలో గృహస్థుని నిత్యకర్మలో “బలి వైశ్వ దేవయజ్ఞ ” విధానములో తను స్వీకరించే ఆహారముయొక్క కొంత అంశము అగ్నికి అర్పించుటయేగాక కొంత అంశము పశు, పక్షి, క్రిమి కీటకాలకు కూడ వేసేవారు. బలి అని చెప్పబడే ఈ క్రియలో జీవవధ ప్రశ్నేలేదు. అంతేగాక తన కంటే దుర్బల జీవాలను పోషించుట అనే అర్థము ఉన్నది. శ్రాద్ధకర్మములో యిచ్చే గోబలి, కాకబలి ఆది విధానాలలో వాటిని వధించుట జరుగదు. వాటికి శ్రద్ధగా భోజ్యపదార్థాలు అర్పించుట జరుగుతుంది.

## యజ్ఞంలో బలి యిచ్చుట – దేవదక్షిణ

యజ్ఞప్రక్రియలో యజ్ఞ భగవానుని తృప్తి చేయుటకు ఆహ్వానించబడిన దేవతలను తుష్టిపరచి, యజ్ఞములో పాలుపంచుకున్న నిపుణులను సంతుష్టపరచమని నిర్దేశించబడినది. దీనినే యజ్ఞములో “స్వధా” ప్రయోగము అంటారు. ఇందుకొరకే యజ్ఞబలి యివ్వబడుతుంది. ఇంతకుముందు బలి హింసాత్మక ప్రయోగము కాదు అని నిరూపించబడినది. యజ్ఞకార్యము సమాప్తమయిన తరువాత దేవతలు మనకు యిచ్చిన వనరులలో ఒక అంశము వారికి ప్రసాదముగా నివేదించబడుతుంది. ఇది ప్రతీక మాత్రమే. నిజానికి మన శ్రద్ధే వారి ఆహారము. అర్పించబడిన సామగ్రిని పరమార్థ

భావముతో వితరణ చేయుటయే నిజమైన నివేదన. వాస్తవికమైన శ్రద్ధను దేవతలు హర్షిస్తారు. దేవదక్షిణ దేవత్వవికాసము కొరకు అవసరమయ్యే ముఖ్యమైన రెండు చరణాలుగా చేయబడుతుంది.

**1. దేవత్వానికి అననుకూలమైన దుష్ప్రవృత్తులను, వికారములను తగ్గించుకొనుట :** దీనిని గురుదేవులు సంయమనము అని అన్నారు. దుష్ప్రవృత్తులను అరికట్టటానికి 4 రకాల విశేష ప్రయత్నాలు చేయాలి. వీటి అన్నింటిలో మొదటిది అతి ముఖ్యమైనది.

**i) సమయసంయమనము :** ప్రతి సాధకుడు తాను నిర్ణయించుకున్న లక్ష్యాన్ని సాధించటానికి కావలసిన వనరులను, విశేష క్షేత్రములో నిపుణతను పెంపొందించుకోవటానికి కొంత సమయాన్ని టైమ్‌టేబుల్ వేసుకుని నిత్యము ఆచరించాలి. ఇక్కడ మనము తాబేలు, కుందేలు కథను గుర్తుకుతెచ్చుకోవాలి.

**ii) ఇంద్రియ సంయమనము :** ముఖ్యముగా స్వాదేంద్రియము ద్వారా భౌతిక శరీర ఆరోగ్యమును అభివృద్ధి చేసుకోవాలి. దీనికొరకు నియమిత అవధులలో నిర్ణీత పరిమాణములో పోషక విలువలు తెలుసుకొని ఆహారమును తీసుకోవాలి. బ్రహ్మచర్యము ద్వారా ప్రాణమయ, మనోమయ శరీరాల ఆరోగ్యమును బాగుచేసుకోవాలి. ఆసన, ప్రాణాయామ, ధ్యానములకు ప్రతిరోజు నిర్ణీత సమయాన్ని కేటాయించుకొని నిష్ఠగా చేసుకోవాలి.

**iii) విచార మరియు వాక్ సంయమనము :** దీనినే స్వాధ్యాయము అంటారు. స్వాధ్యాయములో చదివిన ముఖ్య విషయాలను ఆచరణగా మార్చుకొనుటకు ప్రతిరోజు ఎంత సమయమును కేటాయిస్తామో నిర్ణయించుకోవాలి.

**iv) అర్థసంయమనము :** మనకు ఉన్న వనరులలో సాధ్యమైనంత తక్కువ డబ్బును వ్యక్తిగత, కుటుంబములకొరకు ఖర్చు చేస్తూ, మిగిలిన దానిని మహాకాలుని చరణాలకి సమర్పించేటానికి తగిన ప్రణాళికలు వేసుకోవాలి.

**2. దేవత్వానికి అనుకూలమైన సత్ప్రవృత్తులను సత్కర్మలను దైనిక జీవితములో పెంపొందించుకొనుట:**

దీనికి గురుదేవులు త్రివిధ పద్ధతులనందించారు.

i) **ఉపాసన** : దీనిలో గాయత్రీ మంత్ర జపము, గాయత్రీ మాతకు పంచోపచారపూజ ముఖ్యమైనవి.

ii) **సాధన** : ఉపాసనలో అలవరుచుకున్న లక్షణాలను నిత్యజీవితంలో అచరణలో పెట్టటం సాధన.

iii) **ఆరాధన** : సాధించిన లక్షణాలను, గుణాలను విరాట్పురుషుని సేవకు వినియోగించుట.

స్వాహా అని ఉచ్చరిస్తూ వేయబడిన ఆహుతుల తరువాత "స్వధా" - కర్మగా దేవదక్షిణ యివ్వాలి. అప్పుడే యజ్ఞ ప్రక్రియలో నిజమైన పూర్ణాహుతి యిచ్చినట్లవుతుంది. **దేవదక్షిణ యజ్ఞమయ భావనలను వ్యక్తపరచటానికి అడ్డుతగిలే అలవాట్లను గుణాలను వదిలివేయుట మొదటి చరణము అయితే రెండవ చరణము నియమిత ఉపాసన, నియమిత స్వాధ్యాయము, లోకకళ్యాణ ఆరాధన కొరకు తన సమయమును, సాధనను, ప్రతిభను ఉపయోగించుకొనుటకు అవసరమయిన నిర్ణయాలను తీసుకొనుట.**

సామూహిక యజ్ఞముల ద్వారా ఉత్పన్నమయిన ప్రచండ దివ్యశక్తిధారుల "దేవదక్షిణ" సంకల్పాలను అత్యంత సులభముగా నెరవేర్చుకునేందుకు వీలును కలుగజేస్తాయి. మానవజాతి ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని తమ శౌర్యాన్ని, సామర్థ్యాన్ని దేవదక్షిణ కార్యాలలో వినియోగించుకోవాలి.

విశిష్ఠ ప్రయోజనము కొరకు చేయబడే మేధాయజ్ఞములను 3 చరణములుగా విభజిస్తారు.

1. ప్రయాజ 2. యాజ 3. అనుయాజ

# ప్రయాజ - యాజ - అనుయాజ

కోరికలకు భౌతిక స్వరూపాన్ని ఇవ్వటానికి మూడు చరణాలలో కార్యక్రమాలు రూపొందించుకుంటాము. ఉదాహరణకు ఒక ఇల్లు కట్టుకోవాలి అంటే ముందు ఎంత స్థలములో, ఎటువంటి ఇల్లు ఎంత బడ్జెట్‌లో నిర్మించుకోవాలో నిర్ణయించుకుంటాము. యజ్ఞీయ భాషలో దీనిని ప్రయాజ అంటాము. ఎంత స్థలములో అనేది ఒక రాష్ట్ర పరిధిలోను, ఎటువంటి ఇల్లు అనేది విశ్వనాగరిక చేతనత్వముగా, ఎంత బడ్జెట్టు అనేది జపసంఖ్యగాను నిర్ణయించబడుతుంది.

## 1. ప్రయాజ

యజ్ఞతిథులు ఘోషించిన తరువాత యజ్ఞము మొదలు పెట్టేంతవరకూ జరిగే ప్రక్రియలు ప్రయాజ అని చెప్పబడతాయి. వీటిలో ముఖ్యముగా యజ్ఞస్థల నిర్ణయము, విభిన్న సంస్కారములు వేయించుటకు అనివార్యమైన పరికరములు సమీకరించుట, దానికొరకు అవసరమైన ఆధ్యాత్మిక శక్తి ఉత్పన్నము చేయుటకు జప, తప విధానములు చేయించుట, యజ్ఞశాల నిర్మాణము. అన్ని కార్యములు దీని పరిధిలోకి వస్తాయి.

**సాధన పురుషార్థము వల్ల సూక్ష్మ జగత్తును అనుకూలముగా మార్చుకొనుట**

మంచి పంట పొందుటకు రైతు పురుషార్థమేకాక, ఋతుఅనుకూలత కూడ కావాలి. అదే విధముగా యజ్ఞముగా యజ్ఞము ఫలించుట కొరకు మానవ పురుషార్థముతో పాటు, సూక్ష్మజగత్తులోని శక్తిప్రవాహాల అనుకూలత కూడా కావాలి.

సూక్ష్మజగత్తు అనుకూలత కొరకు శాస్త్రాలలో రెండు విధానాలు చెప్పబడ్డాయి.

1. దైవానుగ్రహము 2. సాధనాత్మక పురుషార్థము. ఇందులో రెండవదే మానవుని చేతిలో ఉన్నది. విస్తృతమైన మానవప్రయత్నము దైవానుగ్రహాన్ని లభింపజేస్తుంది. అందువల్ల యజ్ఞ

ప్రయోజనాల కొరకు స్థూల వ్యవస్థ కంటే అత్యధికమైన, వ్యాపకమైన,సాధనా పురుషార్థము అవసరమవుతుంది.

యజ్ఞ ఫలము యొక్క ఫలప్రాప్తి జప–తప సాధనకి అనులోమాను పాతంలో ఉంటుందని అందరికీ తెలిసిన విషయమే. జపసాధన తక్కువచేసినా, ఏ సాధకులయితే దిగ్విజయ యాత్ర లేక యజ్ఞ వ్యవస్థ కొరకు శ్రమ చేయుచున్నారో వారికి ఈ తపః - సాధనా ఫలితాలు తప్పక లభిస్తాయి. ఈ తపస్సులో పాలుపంచుకోనివారు జపసాధనలో సమయాన్ని వినియోగించుకోమని ప్రేరణ యివ్వాలి. సూక్ష్మ జగత్తు అనుకూలత కొరకు గాయత్రీ, లలిత, భాగవత మంత్రాలు సర్వోత్కృష్టమని శాస్త్రాలలో నిర్ధారణ చేయబడినది.

## గాయత్రీ సాధన

నాలుగు వేదాలు, వాల్మీకి రామాయణం, శ్రీమద్భాగవతం, దేవీభాగవతం మొదలగు అనేక మహాగ్రంథాలు గాయత్రీమంత్ర వివరణకి వ్రాయబడ్డాయి. గాయత్రీమహావిద్యను మధువిద్యగా బృహదారణ్యకోపనిషత్తులో వివరించబడినది. పృథ్వి, అంతరిక్షము, సవితాదేవత యొక్క త్రివిధ సమ్మేళనమే గాయత్రీమంత్ర విద్య వాస్తవానికి గాయత్రీవిద్యను సంజీవనీవిద్య లేక జీవించేకళ 'ది ఆర్ట్‌ఆఫ్ లివింగ్ ' అండ్ 'ప్రొలాంగింగ్ లైఫ్', అని అంటారు. ద్రవ్య, శక్తి, తుల్యతాసూత్రమనబడే $E = mc^2$ లో మొత్తము పరమాణుశక్తి యొక్క రహస్యాలు ఇమిడి ఉన్నాయి. Ohm's నియమము అనబడే $V= IR$ అనే చిన్నసూత్రము విద్యుచ్ఛక్తిని ఉపయోగించుకోవటానికి దిశ, నిర్దేశం చేస్తుంది. ఈ సూత్రాలను ఉపయోగించుకోవటానికి కొన్ని సంవత్సరాలపాటు విశేషశ్రమతో కూడిన అధ్యయనము చేయవలసి ఉంటుంది.

అదేవిధముగా గాయత్రీ యొక్క మొదటిపాదములో పృథ్వీగ్రహంలోని సమస్త రహస్యాలు, స్థూలశరీరము యొక్క మొత్తము రహస్యాలు తెల్పబడి ఉన్నది. రెండవపాదములో సూక్ష్మశరీరము

మరియు అంతరిక్షము యొక్క రహస్యాలు అందచేయబడినవి. మూడవచరణములో సూర్యుని యొక్క ద్యులోకము యొక్క, కారణశరీరము యొక్క, సమస్త శక్తులు పొందే విధానము తెలుపబడి ఉన్నది. భారతీయ ఆధ్యాత్మిక విజ్ఞానము, శబ్దములను మంత్రములుగా కూర్చబడే విధానముమీద మరియు యజ్ఞవిద్య మీద ఆధారపడి ఉన్నది. ఈనాడు యంత్రముల ద్వారా సాధించిన పరికరాలు కాక ఇంకా అనేక గొప్ప అస్త్ర ప్రయోగములు గాయత్రీ మంత్రము మీదే ఆధారపడి ఉన్నవి.

గాయత్రీ మంత్రోచ్చారణ స్థూల, సూక్ష్మ శరీరములోని కొన్ని గ్రంధులలో ఉపత్యికలలో విశిష్ఠ కంపనాలను ఏర్పరుస్తుంది. శరీరంలో ఏర్పడే ఈ స్పందనలు విశ్వమంతా ఆవరించి ఉన్న ప్రాణశక్తి గుండా ప్రయాణించి సాధకుని వద్దకు సద్భావనలను, సంపదలను, అనుకూల శక్తులను సమీకరించుకొని కొద్ది క్షణాలలో తిరిగి వస్తుంది. సాధకుని శరీరములో జరిగే ప్రకంపనలను వినాయకుడు, శివపార్వతుల చుట్టూ తిరిగే ప్రదక్షిణగా మరియు సాధకుని నుంచీ బహిర్గతమై అతని వద్దకు విశ్వాంతరాళాల నుంచీ సాధకుని అభీష్టసిద్ధికి అనుకూల పరిస్థితులను ఏర్పరచి తిరిగి వచ్చే మంత్ర ప్రకంపనలను కుమారస్వామి యొక్క పృథ్విగ్రహ ప్రదక్షిణగా గుర్తించవచ్చు.

రోజుకు 5మాలలు జపము, వారానికి ఒకసారి యజ్ఞములను చేస్తూ క్రమక్రమంగా ఈ ప్రాణవిద్యను అవగాహన చేసుకొనే మానసిక స్థితికి ముఖ్యంగా యజ్ఞకర్తలు వస్తారు. తర్వాత వారు యజ్ఞము ద్వారా మానవజాతికి ఈ శక్తిని అందచేయగల్గుతారు.

## లలితాదేవి లేక శ్రీవిద్య సాధన

మంత్రవిజ్ఞానము ద్వారా ప్రాణశక్తిని గురించి తెలిపేది గాయత్రీ మహావిద్య. యంత్రవిద్య ద్వారా ప్రాణశక్తి గురించి తెలిపేది లలితావిద్య. లేక శ్రీవిద్య. 24 అక్షరాలు త్రిపదాగాయత్రీ 16 అక్షరాల మూడు ఖండముల గల షోడశీవిద్యగా లేక సూక్ష్మగాయత్రీగా పరిణతి చెందుతుంది. పిండాండమైన స్థూల శరీరానికి, బ్రహ్మాండమైన విశాలవిశ్వానికి మధ్యవున్న జ్యామితీయ సమన్వయాన్ని శ్రీయంత్రం తెలుపుతుంది. గాయత్రీ విద్య ద్వారా తెల్సుకున్న ప్రాణశక్తిని సాధకుడు తన శరీరాల ద్వారా

ఉపయోగించుకోవటం నేర్చుకుంటాడు. ఈ విద్యను అధ్యయనము చేయటానికి రుచి గల్గినవారు అతి సులభమైన దేవీఖడ్గమాల స్తోత్రముతో శ్రీచక్రోపాసన నిత్యమూ చేసుకుంటూ వుంటే క్రమక్రమంగా శ్రీవిద్యబోధపడే పరిస్థితి వస్తుంది.

## భాగవతసాధన

గురువులేనిదే ఏ విద్యా ఫలించదు. ముఖ్యంగా వైజ్ఞానిక విద్యలు అసలు కొరుకుడు పడవు. ప్రాణవిద్యలాంటి సృష్టిని సంచాలన చేసే మహాశక్తి యొక్క సంచలనా విధానము సమర్థ గురువు లేకుండా అస్సలు అర్థమే కాదు. సమర్థుడైన సద్గురువు దొరకటం ఈనాడు చాలా కష్టము. ఒకవేళ లభించినా ఆయన మనకందుబాటులో ఉండడు. సద్గురువుని పొందటానికి ఏకైక మార్గం ఆయన జీవితచరిత్ర పారాయణ.

రాబోతున్న కలియుగాన్ని గుర్తించి వాక్‌శక్తితో సంబంధమువున్న అస్త్రాలను కీలితం చేసి సాధకులకు వారికి తగిన భాగాలను వివరించే సద్గురువును లభించేటట్లు చేసినది శ్రీకృష్ణుని చేతనత్వము. గత ఐదువేల సంవత్సరాలు విభిన్న మత ప్రవర్తకులను అనేక దేశాలలో ఆధ్యాత్మికశక్తి సంపన్నులుగా ఆ చేతనత్వమే అవతరింపచేసినది. ఆ స్ఫులింగాలలోని ఒక మహాజ్వాల శ్రీశిర్డీసాయి. అందువల్ల భాగవత పారాయణగానీ శిరిడీసాయి చరిత్ర పారాయణగాని లేక మీకు నచ్చిన ఏ గురువు యొక్క జీవితచరిత్ర పారాయణ వీలైతే సాప్తాహికపారాయణగా చేసుకోవటం భాగవతవిద్య.

గాయత్రీ, శ్రీవిద్యలను గురుముఖతః నేర్చుకోదలచిన వారికి భాగవత సాధన చాలా ముఖ్యము. సద్గురువు లభించేంత వరకు శ్రీచక్రానికి ద్వాదశదళ పద్మము (ఇది భాగవతంలోని 12 స్కంధాలకి లేక జగద్గురు స్వరూపుడై సంవత్సర పురుషుని 12 నెలలకు ప్రతీక) కలుపుకొని మహాకాల చక్రవర్తీ యంత్రముగా సద్గురువు కొరకు తీవ్ర సంవేదనలతో ప్రార్థన చేసుకోవాలి. కాయితంలో ముద్రింపబడిన మహాకాలచక్రవర్తీ యంత్రము గానీ లేక 12 దళముగల మట్టితోచేసిన లేక ఇతర లోహాలతో చేసిన

పశ్మిం మీద శ్రీచక్రం మేరువును ప్రతిష్ఠించి ఉపాసన చేసుకోవచ్చు. నిత్యము అరగంటపాటు పట్టే విశేష దీపయజ్ఞాన్ని కూడా చేసుకోవచ్చు.

## విశ్వఏకీకరణ సాధన

ఏ విద్య అయినా వ్యక్తి సొంతముగా ఉపయోగించుకొనలేడు. ఎంతో శ్రమను, ధనాన్ని వెచ్చించి పొందిన ఇంజనీరింగ్‌విద్య, డాక్టర్‌విద్య ఇతరులకు లేదా ఇతర సంస్థలకు ఉపయోగపడినప్పుడే ఆ విద్యకొక ప్రయోజనము. ఆ విద్య నేర్చుకున్న వారికి ఉపాధి దొరుకుతుంది. **అదేవిధంగా గాయత్రీ. లలితా. భాగవత విద్యను ఉపాసించేవారు, తమ సాధనను ఈనాటి పరిస్థితులకు అనుగుణంగా విశ్వఏకీకరణ అనే ఉదాత్త భావనకు సమర్పణ చేసినప్పుడు వారివారి వ్యక్తిగత, కుటుంబ, సమాజిక సమస్యలు కోరికలు తీర్తాయి.**

అందుకు గాయత్రీ+లలితా+ భాగవత మరియు విశ్వఏకీకరణ యజ్ఞంలో ఒక గంటసేపు నిరంతరం మూడు ఓంకారాలతో సంపుటీకరణ చేసిన గాయత్రీమంత్ర ఆహుతులు విశ్వమాతకు సమర్పిస్తాము.

## సూక్ష్మ జగత్తును పరిశోధించుట, పరాప్రకృతిని ఆహ్వానించుట

ఈనాడు ప్రదూషణముగురించి ప్రతిచోట చర్చించబడుచున్నది. కాని తత్త్వదర్శి ఋషులు సూక్ష్మవాతావరణ ప్రదూషణము గురించి ఎక్కువగా ఆలోచిస్తున్నారు. ఎందువల్లనంటే భౌతిక జగత్తులో మలచబడిన ఆలోచనలు, భావనలు, క్రియాకలాపములు సూక్ష్మ వాతావరణనిర్మితికి అనుగుణ్యంగా ఉంటాయి. అంతరిక్షములోని మార్పులు భౌతిక వాతావరణములోని మార్పులకంటే అనేకరెట్లు శక్తివంతమైనవి.

వ్యక్తి తన నిజ జీవితంలో పూర్తిగా స్వతంత్రుడు. శక్తివంతుడు. కాని విశాల బ్రహ్మాండములో జరిగే అనేక పరిస్థితులలో అతను సర్వదా అశక్తుడివలే కన్పిస్తాడు. అందువల్ల మనిషి వాతావరణాన్ని మార్చుటకు సర్వదా శక్తిహీనుడు అనుకొనుట పొరపాటు. విత్తనము చిన్నదైన వృక్షము యొక్క అన్ని సంభావనలు దానిలో ఉన్నాయి కదా. జడ ప్రకృతి వైభవము ఎంత విశాలంగా ఉన్నా దానిపై నియంత్రణ చేతనత్వానిదే, దృశ్య మానవ ప్రపంచము బ్రాహ్మీ చేతనత్వము యొక్క శరీరము. వికసించిన జీవాత్మ, బ్రాహ్మీ చేతనత్వముతో ఏకత్వము చెంది ప్రకృతి ప్రవాహాన్ని మనోవాంఛిత దిశలో మళ్ళించగలిగే సామర్థ్యాన్ని పొందుతుంది. చేతనత్వ ప్రహారమువల్ల (pulsations from consciousness) భౌతిక జగత్తులో మానవీయ సంకల్పములు తుఫానులో ఎండుటాకులు వలే ఎగిరిపోతాయి. యుద్ధోన్మాదముకూడా ఇటువంటిదే. విశాల మానవ సమూహాలు ఒక సమ్మోహనావస్థలో ఉంటాయి. ప్రజాతంత్ర తరంగాలు, రాజతంత్రాన్ని ప్రపంచ చిత్రపటమునుంచే పీకిపారేసాయి. సామ్యవాద తరంగము లేచి వ్యాపించి విలీనమవుతోంది. కాని తరంగమంటేనే ఆటు, పోటులు కలది. ఇది లక్షలాది సంఖ్యలో మానవసమూహాలను ఒక దిశనుంచి లాక్కొని వెళ్ళి ఎప్పటికో తీసుకుపోతుంది.

బుద్ధభగవానుని ధర్మచక్రప్రవర్తన ఇటువంటి ‘ ప్రవాహ ’ ప్రధానమైనదే తప్ప సాధన ప్రధానమైనది కాదు. బుద్ధుడు తయారు చేసిన ప్రవాహవేగములో లక్షలాది సువిజ్ఞులు, సుయోగ్యులు, సుసంపన్నమయిన వ్యక్తులు ఆత్మాహుతి ఇవ్వటానికి ధర్మసైనికుల పంక్తిలో వచ్చి నిలబడ్డారు. ధర్మప్రవర్తకులందరూ కూడా తమ తమ విశిష్ఠ పద్ధతుల ద్వారా ఆ యా కాలాలలో ప్రచండ భావతరంగాలు ఉత్పత్తి చేసారు. ఆ ప్రవాహములో అనేకులు తమ శక్తి సామర్థ్యాలను ఉపయోగించారు.

గురుసత్తా ప్రేరణతో, ఈ విశ్వఏకీకరణ మేధ మహాయజ్ఞ శృంఖలలో ప్రయాజ, యాజ, అనుయాజ చరణాలలో వ్యక్తిగతశీలము, సమాజ ఉత్కృష్టతకు అవసరమయ్యే కర్మకాండల వెనుకనున్న భావ చింతనను గమనించవచ్చు. ఉత్కృష్టమైన ఆలోచనా విధానము ఆదర్శవంతమైన కర్తృత్వ శిక్షణ ఈ మేధాయజ్ఞముల వల్ల ఇవ్వబడతాయి.

పైన చెప్పిన ఉపయోగాలు చాలా మహత్వపూర్ణమైనప్పటికీ అంతకంటె మహత్తరమైన సమర్థవంతమైన వుపయోగమీ అశ్వమేధ శృంఖలలో వున్నది. దృశ్యమానజగత్తులో అదృశ్యశక్తి ప్రవాహాలు క్రియాశీలమగుటకు తగిన పృష్ఠభూమిని తయారుచేస్తాయి. గాలి వాటమునకు ఎదురుగా ప్రయాణించుట కష్టము దానిని మనకు సహకరించేటట్లు మలచుకొనగలిగితే గమ్యము తొందరగాను, సులభంగాను చేరుకోవచ్చు. యుగసంధి కాలములో జరుపబడుచున్న అభూత పూర్వమైన ఈ మేధయజ్ఞ శృంఖల ఈనాటి వాతావరణంలో వ్యాపించి వున్న స్వకేంద్రిత ఆలోచనా సరళిదిశను పూర్తిగా మార్చివేయుటానికి అవసరమైన చేతనాత్మక సూక్ష్మ జగత్తునుండి ఆవిర్భవించి యీ శక్తి ప్రవాహధారలు ఉజ్వల భవిష్యత్తును నిర్మించగలిగే సంభావనలు ఏర్పాటు చేస్తుంది.

రావణవధ తరువాత వాతావరణములో ఉన్న అనుకూల ఆలోచనాసరళి మార్చి వేయుటానికి అశ్వమేధ శృంఖలను శ్రీరాముడు పూర్తి చేశాడు. కంసుడు, దుర్యోధన, జరాసంధుడు లాంటి అసురులు సమాప్తమైన తర్వాత వాతావరణములోవున్న విక్షుబ్ధతను తుడిచివేయుటానికి శ్రీకృష్ణుడు పాండవులతో అశ్వమేధము చేయించాడు. విశ్వామిత్రమహర్షి యజ్ఞ సంరక్షణ కొరకు రామలక్ష్మణులను తీసుకు వెళ్ళినందువల్ల యజ్ఞము సఫలమైనది. అది రావణ వధకు అంకురార్పణ జరిగినది. ఇవన్నీ కూడ ఆ కాలంలోని చడీచప్పుడు లేకుండా జరిగిన మహత్తరమైన క్రాంతులు సూక్ష్మవాతావరణాన్ని మార్చే ఈ ప్రయత్నాలు చాల సహజంగా ఎటువంటి ఆర్భాటము లేకుండా జరిగిపోయాయి. చీకటిని తొలగించటానికి ప్రయత్నించటం కంటే వెలుతురు తీసుకురావటానికి చేసే ప్రయత్నము మంచిది. ఈ విశ్వఏకీకరణమేధాయజ్ఞ ప్రయోగము కూడ స్థూలముగా పరాప్రకృతిని ఉచ్చస్తరీయ ఉత్కృష్ట ఆలోచనా సరళిని నిర్మించుటకు ఉపయోగించుట.

ఈ మేధాయజ్ఞ శృంఖల అంతరిక్షములో ఉన్న ప్రదూషణ యొక్క విషాక్త ప్రభావాలను ఎదుర్కొనే ప్రాచీన ఐతిహాసిక ప్రయత్నాల పునరావర్తనగా గుర్తించవచ్చు. సూక్ష్మజగత్తును అసాధారణముగా ప్రభావితము చేసిన అతి ఉత్కృష్ట ప్రయోజనాలకు ఉపయోగించటానికి చేసే ఈ విరాట్ ప్రయత్నము

వైదిక ఋషుల యొక్క సత్యయుగపు మహానుభావుల యొక్క మార్గదర్శక సూత్రాలను అనుసరించుటమే. సత్ప్రవృత్తుల పెరుగుదలతో సహజంగా దుష్ప్రవృత్తుల తగ్గుదుల ఏర్పడి యుగక్రాంతి ఉద్దేశ్యము సులభముగా పూర్తి అవుతుంది.

## 2. యాజ

భౌతికజగత్తులో కోరకల రూపకల్పనకు, బ్లూప్రింట్ తయారుచేసుకున్న తరువాత వనరులు సమకూర్చుకుంటాము. ఉదాహరణకు ఇల్లు కట్టుకోవాలి అనే కోరికకు బ్లూప్రింట్ తయారుచేసుకున్నాక కావలసిన వనరులను, మున్సిపాలిటీ అనుమతి దగ్గరనుంచి, ఇనుము, సిమెంటు, ఇసక, పనివాళ్ళు మొదలగు వాటిని సమకూర్చుకుంటాము. యజ్ఞీయపరిభాషలో దీనిని యాజ అంటాము. దీని పరిధిలో యజ్ఞసంపద స్థాపన ( బ్రహ్మ, అధ్వర్యు, ఉద్గాత మొదలగువారిని నియమించుట), దేవపూజనము, ఆహుతులు వేయుట, సామగాన పూర్ణాహుతి మొదలగునవి వస్తాయి.

### యజ్ఞప్రక్రియ – దివ్య అనుశాసనము – యజ్ఞసంసద్

యజ్ఞములో మనోవిజ్ఞానము, భావవిజ్ఞానము మంత్రవిజ్ఞానము, క్రియావిజ్ఞానముల యొక్క అద్భుత సంగమము – దివ్యచేతన, సృష్టిగత పరమాత్మ చేతనతో సంబంధము ఏర్పరచగలిగే దివ్యద్వారము. అందువల్ల యజ్ఞములోని ప్రతి కర్మకాండ వెనుక భావన మొదలగు దానితో దివ్య అనుశాసనము కూడ కలుపబడి ఉంటుంది. ఈ దివ్య అనుశాసనాలు గుర్తించుకొనుటకు యజ్ఞశాలలో వాటి ప్రతీకలు స్థాపించబడతాయి. యజ్ఞప్రక్రియలన్నీ ఒక క్రమపద్ధతిలో, అనుశాసిత క్రమములో జరిపించుటకు ఒక యజ్ఞసంసద్ నిర్మించబడుతుంది.

**యజ్ఞాచార్యుడు :** ఆచార్యుని రుద్రయామల తంత్రములో సర్వాధ్యక్షుడుగా వర్ణించారు. ఏ విశిష్ఠ ప్రయోజనము కొరకు యజ్ఞము చేయబడుచున్నదో దానికి అనుగుణ్యమైన కర్మకాండ జ్ఞానము ఉండుటయే గాక పని ప్రాముఖ్యత బట్టి తగిన తపశ్శక్తి కూడ ఉండాలి. దేవశక్తులను ఆహ్వానించి

ఆకర్షించటానికి యజ్ఞ ఉద్దేశ్యము అనుకూలముగా సూక్ష్మశక్తిప్రవాహాలు తయారుచేయడము తపశ్శక్తి వల్లనే సాధ్యమవుతుంది. దశరథుని పుత్రకామేష్టి యజ్ఞము అందరికి తెలుసినదే కదా! వశిష్ఠుడు ఆరోజులలో అతి ఎక్కువ తపస్సంపన్నులైనప్పటికి ఆ యజ్ఞ ఉద్దేశ్య పూర్తి కొరకు ఉపయుక్తమైన తపశ్శక్తి గల ఋష్యశృంగులవారిని ఆచార్యులుగా నియమించారు. అందువల్లనే ఆ యజ్ఞము అంత శ్రేష్ఠ ఫలితాలను యిచ్చింది. జనమేజయుని సర్పయజ్ఞములో తక్షకుడు ఇంద్ర సింహాసనాన్ని చుట్టుకుపోతే, ఇంద్రుడి సహితముగా ఆహుతులు తక్షకుడిని కూడా ఆకర్షించుట ఆచార్యుని సామర్థ్యాన్ని తెలుపుతుంది. ఈ అశ్వమేధ యజ్ఞశృంఖలలో వశిష్ఠఅరుంధతి వలె సామర్థ్యముగల పూజ్యగురుదేవులు వందనీయ మాతాజీ సంరక్షణలో జరుగుతాయి.

బ్రహ్మా : ఆచార్య పదము తర్వాత సర్వాధిక మహత్వపూర్ణమైన పదము. ఋత్విక్కులు యజమానుల యొక్క సమస్తకార్యకలాపాలను పర్యవేక్షిస్తూ నడిపించుట ఇతని బాధ్యత. ఇతనికి ముగ్గురు సహాయకులుంటారు. 1. బ్రహ్మణాచ్ఛాంసి : నిర్దేశమును పాటించేటట్లు చేసేవాడు. వీరికి హాయకులుంటారు.

2. అగ్నీధ్ర : యజ్ఞాగ్ని, ఆహుతులను సంయోజన చేసేవాడు.

3. పోతా : పవిత్రత, స్వచ్ఛత మొదలగు వాటిని చూసేవాడు.

4. హోతా : దేవతలను ఆహ్వానించే ప్రధానపురోహితుడు లేక స్వాగతాధ్యక్షుడు. ఇతనికి ముగ్గురు సహాయకులుంటారు. 1. ప్రశాస్తా 2. అచ్ఛావాక్ 3. గ్రావస్తుత

5. అధ్వర్యు : సంపూర్ణ యజ్ఞీయ విధివిధానములు తెలిసి యజ్ఞక్రియలను సుసంచాలితము చేసేవాడు. ఇతనికి ముగ్గురు సహాయకులు ఉంటారు. 1. ప్రతి ప్రస్థాత 2. నేష్టా 3. ఉన్నేత.

6. ఉద్గాత : యజ్ఞములో ఉండే దేవస్తుతుల గాన మంత్రాల విశేషజ్ఞుడు. ఇతనికి ముగ్గురు సహాయకులుంటారు 1. ప్రస్తోత 2. ప్రతిహర్తా 3. సుబ్రహ్మణ్యాం

7. సదస్య : విభిన్న వేదికల దగ్గర కూర్చుని యాజకులు చేసే తప్పులను సరిదిద్దుట వీరి బాధ్యత.

8. యాజకులు : సాధన ద్వారా అంతఃకరణములో యజ్ఞభావము జాగృతము చేసుకొని భావనా పూర్వకముగా ఆహుతులు సమర్పించేవారు.

## శ్రద్ధ యొక్క ప్రాముఖ్యత

శ్రద్ధ లేకుండా చేసే యజ్ఞకర్మ నిశ్ప్రాణము, భగవద్గీతలో శ్రద్ధావిహీనమైన కర్మలు ఫలితమివ్వవు అని చెప్పబడి ఉన్నది.

**అశ్రద్ధయా హుతం ద్రవ్యం తపస్తప్తం కృతం చతత్ ।**

**అస దిత్యుచ్యతే పార్థ న చ తత్ ప్రేత్య నో ఇహ ॥**

మత్స్యపురాణంలో రాజుకి, రాష్ట్రానికి కూడ ఏ విధమైన ఉపయోగము ఉండదు అని చెప్పబడినది.

**శాంతి మంగళ హోమేషు నాస్తిక్యం యత్ర జాయతే ।**

**రాజువా మ్రియతే తత్ర సందేశో వా వినశ్యతి ॥**

అందువల్ల యజ్ఞానికి ముందు యాజకుల శ్రద్ధను ప్రోది చేయటానికి అవసరమయ్యే సాధనలు చేయించబడతాయి. యజ్ఞస్థలములో యాజకుల శ్రద్ధ అభివృద్ధి చేయడానికి ప్రతీకలు స్థాపించబడతాయి. యజ్ఞసంసద్ కూడ యాజకుల శ్రద్ధ ఉత్ప్రేరణ చేసే కర్మకాండను సంచాలన చేస్తుంది. భావనాత్మక పక్షము గురించి ఇంతవరకు చెప్పుకున్నాము. ఇప్పుడు దృశ్య ప్రతీకాత్మిక స్వరూపము దేశకాలానుసారముగా శాస్త్రీయ నియమానుసారము ఏర్పరచబడుతుంది.

## ప్రతీకముల స్థాపన

**సహస్రకుండ అశ్వమేధ యజ్ఞశాల–దివ్య చిహ్నములు :** చక్రములు, దేవీవిగ్రహములతో యజ్ఞశాల అలంకరించబడుతుంది. కొన్ని ముఖ్యమైన ప్రతీక స్థాపనలు క్రింది విధముగా ఉంటాయి.

యజ్ఞము నాలుగు వైపుల నాలుగు దివ్య ద్వారాలు ఏర్పరచాలి. ఇది దేవ ప్రయోజనానికి మాత్రమే కానీ ప్రజా ఉపయోగానికి మాత్రము కాదు. ఇక్కడ తోరణ, శూల, శంఖ, చక్ర, గద, పద్మ చిహ్నములు ఏర్పరచబడతాయి. పూర్వదిశలో ఎఱుపురంగులో శంఖము, దక్షిణ దిశలో నలుపురంగులో చక్రము, పశ్చిమ దిశలో తెలుపురంగులో గద, ఉత్తరాన పసుపురంగులో పద్మములు స్థాపించబడతాయి. నాలుగు ద్వారాలవద్ద ఎనిమిదిమంది దేవద్వార పాలకులు స్థాపించబడతాయి. జయ – విజయులు, భద్రక – సుభద్రకులు, ఆనంద – విశ్వరూపులు, ధ్రువ – సుప్రసన్నులు.

ఎనిమిది దిశలలో విభిన్న దేవశక్తుల ప్రతీక పతాకాలు స్థాపించబడతాయి. పూర్వదిశలో ఇంద్ర వాహనము ఏనుగు తెలుపు రంగులో, అగ్ని కోణములో అతని వాహనము మేక తెలుపు రంగులో, దక్షిణ దిశలో యముడి వాహనము మహిషము ఎఱుపు రంగులో, నైఋతిలో దుర్గ వాహనము సింహము తెలుపురంగులో, పశ్చిమదిశలో వసువాహనము మకరము ధూమ్రరంగులో, వాయువ్యములో చంద్ర వాహనము లేడి నలుపురంగులో ,ఉత్తరదిశలో సూర్యవాహనము గుఱ్ఱము స్వర్ణిమరంగులో, ఈశాన్యములో శివవాహనము వృషభము తెలుపురంగులో స్థాపించబడుతాయి. అంతేగాక ఈశాన్యపూర్వ దిశల మధ్యలో బ్రహ్మ వాహనము హంస, నైఋతి పశ్చిమ దిశల మధ్యలో అనంతదేవుని వాహనము గరుడుడు అంకితము చేయబడ్డ పతాకాలు స్థాపించబడతాయి. ఎనిమిది దిశలలో ఎనమండుగురు దిక్పాలకులకు ప్రతీకగా ఎనిమిది ఏనుగులు స్థాపించబడతాయి. ఆకాశ, పాతాళ దిశ దిక్పాలకుల స్థాపన అదృశ్యంగా జరుగుతుంది.

యజ్ఞకుండముల ఆకృతి విభిన్న దిశలలో క్రింద చెప్పిన విధముగా ఉంటుంది. పూర్వదిశలో చతురస్ర కుండము (స్తంభన కొరకు) భోగము కొరకు, అగ్నికోణములో యోనికుండము మారణ ప్రయోగాలకు, దక్షిణ దిశలలో అర్ధచంద్రకుండము నైఋతిలో త్రికోణము శాంతికొరకు, పశ్చిమదిశలో వృత్తకుండము ఉచ్చాటనకు, వాయువ్యములో షడస్రకుండము పౌష్టికకర్మలకు, ఉత్తరదిశలో పద్మకుండము ముక్తికొరకు, ఈశాన్యములో అష్టాస్రకుండములు స్థాపించబడతాయి. యజ్ఞకుండ నిర్మాణము, వాటి ఆకృతి, ఉపయోగించబడే రంగులు భావనాత్మక, మనోవైజ్ఞానిక, భౌతిక జ్యామితీయ, తాంత్రిక విజ్ఞానము ఆధారముగా అవసరాన్ని బట్టి నిర్మించబడతాయి.

ఏడు దిశలలో సప్తఋషులు, ఎనిమిదవ దిశలో అరుంధతిమూర్తి స్థాపన జరుగుతుంది. ఉత్తరదిశలో గౌతముడు, ఈశాన్య దిశలో భరద్వాజుడు, పూర్వదిశలో విశ్వామిత్రుడు, ఆగ్నేయములో కశ్యపుడు, దక్షిణములో జమదగ్ని, నైఋతిలో వశిష్ఠుడు, పశ్చిమదిశలో అత్రి, వాయవ్యములో అరుంధతిని స్థాపిస్తారు.

సర్వతోభద్రచక్రము యజ్ఞశాలలో ముఖ్యదేవత వేదికకు ముందు పూర్వదిశలో వేయబడుతుంది. దానికి ఇరువైపులా షోడశమాతృకాచక్రము, ద్వాదశవినాయక చక్రము ఏర్పాటు చేస్తారు.

తత్త్వవేదికలలో ఆకాశతత్త్వ ప్రతీకగా స్వస్తిక్‌చిహ్నము దేవవేదిక ప్రక్కన పెట్టబడుతుంది. అగ్ని తత్త్వము, నైఋతిలో పృథ్వీతత్త్వము, వాయువ్యములో వాయుతత్త్వము, ఈశాన్యములో జలతత్త్వ వేదికలు స్థాపించబడతాయి. యజ్ఞశాల మధ్యలో నవగ్రహచక్రము, ఈశాన్యదిశలో 'పంచ ఓంకార' వేదిక, వాయువ్యంలో క్షేత్రపాల చక్రము, నైఋతిలో వాస్తుదేవత స్థాపించబడతాయి.

ఇది అలంకరణకొరకు స్థాపించబడే వర్ణనకాదు. దీనిలో అతి సన్నిహితమైన ప్రేరణలు, శక్తులను యజ్ఞీయకర్మకాండలలో యాజకుల మనోభావాలను ప్రేరేపించుటకు ఉపయోగించుకుంటారు.

## 3. అనుయాజ

వనరులు సమీకరించుకున్న తరువాత వాటిని ఒక క్రమపద్ధతిలో నిర్మాణాత్మక కార్యక్రమాలకు ఉపయోగించుకుంటాము. ఒక పంచవర్ష ప్రణాళికలో దేశానికి కాని, రాష్ట్రానికి కాని ఉపయోగపడే ఒక ప్రణాళికను రూపొందించుట ప్రయాజ. దానికి కావలసిన పర్మిషన్ ఫైనాన్సియల్ గ్రాంట్స్ మొదలగువాటిని సాధించుట యాజ. దానిని అమలుపరచటము అనుయాజ.


యజ్ఞపూర్ణాహుతి తరువాత పాలుపంచుకున్న వారందరినీ సంతుష్టపరచుటకు ఉపయోగించబడిన వస్తువులను, మిగిలిపోయిన వస్తువులను యథాస్థానము చేర్చుట, యజ్ఞము ద్వారా ఉత్పన్నమయిన శక్తిని లోకకళ్యాణ ప్రయోజనములకు ఉపయోగించుట ఈ ప్రక్రియలోకి వస్తాయి.

అశ్వమేధయజ్ఞములో "ప్రయాజ" గా దిగ్విజయ సాంస్కృతికయాత్ర చేయబడుతుంది. యజ్ఞ సాఫల్యము కొరకు గాయత్రి ఉపాసన చేసే వ్యక్తులు, లలితచేసే వ్యక్తులు, గురుచరిత్రల పారాయణ చేసే వ్యక్తులు లక్షల సంఖ్యలో తయారవుతున్నారు.

శాస్త్రీయ నియమానుసారము యజ్ఞశాల నిర్మాణము, సుసంస్కారము గల భావనాశీలుర సహయోగముతో సాధన సామాగ్రిని సమీకరించుట జరుగుతున్నది. యజ్ఞము కొరకు కావలసిన ఆధ్యాత్మికశక్తి పరమపూజ్య గురుదేవులు , వందనీయ మాతాజీ ద్వారా ప్రచుర పరిమాణములో ఉత్పాదించబడుచున్నది.

'అనుయాజ' ప్రక్రియ కూడ చాలా వ్యాపకమైనది. యజ్ఞము ద్వారా సూక్ష్మజగత్ యజ్ఞములో పాలుపంచుకున్న వారందరిలోను దివ్యశక్తి ప్రవహిస్తుంది. దీని ఉపయోగము మానవజాతి యొక్క ఉజ్జ్వల భవిష్యత్తు కొరకు జరుగుతుంది.

ఈ ప్రక్రియ దేశవ్యాప్తముగా నడిపించబడి, విశ్వవ్యాప్త స్థాయికి చేరుకోవాలి. పై ఫలితాలను దృష్టిలో ఉంచుకొని ఈ మేధా యజ్ఞ శృంఖలల ప్రయాజ, యాజ, అనుయాజ ప్రక్రియలు యోజనా బద్ధరూపముగా చేయబడుచున్నవి.



# మహాకామన

ఆలోచనలు పరిస్థితులను ఏర్పరుస్తాయి. నేటి సమాజవ్యవస్థ, వైజ్ఞానిక అభివృద్ధి, అంతా విభిన్న కోరికల ఆధారంగా మలచబడ్డవే. నీటిచుక్కలతో సముద్రము ఏర్పడినట్లు అనేకమంది ఒకేకాలంలో తమ 'మహాకామన' స్వరూపాన్ని ఆర్తితో ఆ పరిస్థితులు ఏర్పడినవి (ఇప్పుడే ఒక మహాసమాజం రూపొందినది.) అనే తీవ్ర, నిశ్చిత, సంకల్పముతో జీవించాలి. ఆర్తితో కూడిన పిలుపు తక్షణమే రూపు దాలుస్తుంది. ఈ " మహాకామన " "The Great desire" మీకు మీ చుట్టూరా ఆనందదాయకమైన పరిస్థితులను ఏర్పరుస్తుంది. రోజూ ఉదయం 6 గంటలకు, మధ్యాహ్నం 12 గంటలకు, సాయంత్రం 6 గంటలకు, అర్ధరాత్రి 12 గంటలకు దీన్ని చెయ్యండి.

1. *స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం । న్యాయేన మార్గేణ మహీం మహీశాః ॥*
*గో బ్రాహ్మణేభ్యో శుభమస్తు నిత్యం । లోకా సమస్తాః సుఖినో భవంతు ॥*

పృథ్వి మీద పరిపాలన మంచిగా ఉండాలి. రాజులు భూమిని న్యాయబద్ధంగా పాలించుగాక॥ గో, బ్రాహ్మణులకి నిత్యమూ శుభము కలగాలి. గో అనగా ఆవులనే కాదు ఇంద్రియాలనే అర్థం కూడా ఉంది. వాటి మీద అనగా కన్ను, చెవి, నోరు, ముక్కు, చర్మముల మీద నియంత్రణ కలిగినవారు బ్రాహ్మణులు. సమస్త లోకాలు సుఖంగా ఉండుగాక!

2. *కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీ ।*
*దేశోఽయం క్షోభరహితో బ్రాహ్మణాస్సంతు నిర్భయాః ॥*

సకాలంలో పర్జన్యంతో కూడిన వర్షాలు కురవాలి. భూమండలమంతా కూడా సస్యశ్యామలంగా ఉండాలి. దేశంలో ఏవిధమైన క్షోభా ఉండకూడదు. బ్రాహ్మణులు అంటే వేదాల గురించి చెప్పేవాళ్ళు నిర్భయంగా ఉండాలి.

3. *సర్వేభవన్తు సుఖినః సర్వేసన్తు నిరామయాః ।*
*సర్వేభద్రాణి పశ్యన్తు మాకశ్చిత్ దుఃఖమాప్నుయాత్ ॥*

సృష్టిలోని సమస్త ప్రాణులు సుఖంగా ఉంజాలి. అందరూ కూడా భగవంతుని మీద భారం వేసి జీవితాన్ని నిరామమయంగా గడపాలి. అన్నివైపులా భద్రత ఉండాలి. ఎవరికి ఏవిధమైన కష్టము రాకూడదు.


4. *అపుత్రాః పుత్రిణః స్సంతు పుత్రిణః సంతు పౌత్రిణః ।*
*నిర్ధనాః సధనాః సంతు జీవంతు శరదాం శతమ్ ఓం శాంతిః శాంతిః శాంతిః ॥*

పిల్లలు లేని వాళ్ళకి పిల్లలు కలుగుగాక! పిల్లలున్న వాళ్ళకి మనుమలు కలుగుగాక! ధనంలేని వాళ్ళకి ధనం సమకూరాలి. అందరూ సుఖంగా, ఆరోగ్యంగా వంద సంవత్సరాలు జీవించాలి.



**అసతోమా సద్గమయ॥ తమసోమా జ్యోతిర్గమయ॥ మృత్యోర్మా అమృతంగమయ॥**
**స్వార్థం మా పరమార్థంగమయ॥ అవ్యవస్థాం మా సువ్యవస్థాంగమయ॥**
**ఓం శాంతిః శాంతిః శాంతిః ॥**





డాక్టర్ మారెళ్ళ శ్రీరామకృష్ణ, M.Sc., Ph.D.